


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శనివారం, 07 ఫిబ్రవరి 2026

పేజీలు 16




# పోలీసులపై కత్తితో దాడి..

చిలమత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో టేకులోడు వద్ద 2024 సంవత్సరంలో అత్తా కోడలిపై గ్యాంగ్ రేప్ కు పాల్పడిన ప్రధాన నిందితుడిని అరెస్టు చేసే క్రమంలో నిందితుడు పోలీసులపై కత్తితో దాడికి పాల్పడిన సంఘటన జిల్లాలో కలకలం రేపింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఎస్పీ సతీష్ కుమార్ పోలీసు ఉన్నతాధికారుల ద్వారా ఘటనపై ఆరా తీశారు.



మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌పై తూటా పేల్చిన సీఐ

నిందితుడి అరెస్ట్, ఆసుపత్రికి తరలింపు..

గాయపడిన పోలీసులను పరామర్శించిన ఎస్పీ..

హిందూపురం మేజర్ న్యూస్

పోలీసుల వివరాల మేరకు గ్యాంగ్ రేప్ కేసులో ప్రధాన నిందితుడైన కావడి నాగేంద్ర బెయిల్ పై బయ టకు వచ్చి కోర్టు వాయిదాలకు వెళ్లకుండా తప్పించుకు తిరుగుతు న్నాడు. అతన్ని అరెస్టు చేసేందుకు పోలీసులు మూడు బృందాలుగా గత కొంతకాలంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో పక్కా సమాచారం తో శుక్రవారం తెల్లవారుజామున చిలమత్తూరు ఎస్సై మరో ఇద్దరు కానిస్టేబుళ్లు కావడి నాగేంద్ర ను అదుపులోకి తీసుకునేందుకు వెళ్లగా కానిస్టేబుల్ రవి పై నిందితుడు కత్తితో దాడి చేశాడు. ఇదే క్రమంలో టేకులోడు అటవీ ప్రాంతానికి పోలీసు బృందం తో చేరుకున్న సిఐ ఆంజనేయులు గంటన్నర పాటు తీవ్రంగా గాలించి లొంగి పోవాలంటూ గాల్లోకి కాల్పులు జరిపినప్పటి కీ నిందితుడు తప్పించుకునే ప్రయత్నంలో మరోసారి పోలీసులపై దాడికి ప్రయత్నించాడు.

03



# మహిళా నేరాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత..

కదిరి లో మీ భద్రత - మా బాధ్యత' సదస్సులో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్

**వ్యక్తిగత క్రమశిక్షణ అవసరం : కదిరి ఎమ్మెల్యే**

**కదిరి పట్టణంలో మహిళా భద్రతపై విద్యార్థుల ర్యాలీ**

శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: సమాజంలో జరుగుతున్న మహిళా నేరాలను నియంత్రించడంలో పోలీసులతో పాటు ప్రతి ఒక్కరి బాధ్యతని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీఎస్. సతీష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కదిరి పట్టణంలోని దత్తఫంక్షన్ హాల్లో కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి ఆధ్వ ర్యంలో 'మీ భద్రత మా బాధ్యత' మహిళా చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ లు హాజరయ్యారు. ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లలు బయటికి వెళ్లినప్పుడు కొన్ని జాగ్రత్త లు తప్పకుండా పాటించాలన్నారు. ముఖ్యంగా అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి వారితో కలిసిఎక్కడికి వెళ్ళరాదన్నారు. అయిదారేళ్ల బాలిక లకు చాక్లెట్ ఇచ్చివారిపై లైంగిక దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయని, తల్లిదండ్రులు మిగతా 2లో



# గరికపాటి ఆధ్యాత్మిక వేదికను పరిశీలించిన ఎమ్మెల్యే

**ఆధ్యాత్మిక కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఏర్పాటు చేస్తున్నాం...కమిటీ చైర్మన్ అవినాష్**

**జిల్లా కలెక్టర్,ఎస్పీ, హాజరు కావడంతో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్న.. డిఎస్పి రవిబాబు**

**ఎన్నడు లేని విధంగా ఆధ్యాత్మిక కార్యక్రమం... ఎమ్మెల్యే సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ : పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలు భాగంలో రేపు ఆధ్యాత్మిక గురువు, డాక్టర్ బ్రహర్షి గరిక పాటి నరసింహారావు రాకతో అన్ని ఏర్పాట్లను ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఆలయ కమిటీ చైర్మన్ అవినాష్ చౌదరి, డీఎస్పీ రవిబాబు, ఆలయ కమిటీ సభ్యులు పట్టణంలోని చిక్కప క్రీడా మైదానంలో రేపు జరగబోయే ఆధ్యాత్మిక వేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ... కళ్యాణదుర్గం పట్టణంలో కనువిని ఎరగని రీతిలో ఎన్నడూ లేని విధంగా ఆధ్యాత్మిక గురువులు పట్టణానికి రావడం, ఆధ్యాత్మిక గురువు గరికపాటి నరసింహారావు ఉపన్యాసాల ను ప్రజలకు వారి మిగతా 3లో

# అహుడా.. అసలుందా..?

**అనుమతుల్లేని అక్రమ లేఅవుట్లు..**

ప్రభుత్వ ఆదాయం మాయం

అహుడా వచ్చినా అక్రమ లేఅవుట్లు ఆగడం లేదు

నిబంధనలకు తూట్లు లేఅవుట్లు

**సీరియస్ గా అక్రమ లేవూట్స్ పై చర్యలు తీసుకొనే అధికారులు లేరు**

**రాజకీయ నాయకులకి పవర్ ఉంటుంది కాని పవర్ కి కూడా పరిమితి ఉంటుంది**

**అడ్డగోలుఅనుమతులు లేకుండానే అడ్డగోలు క్రయ విక్రయలు**

**చూస్తూ కూర్చున్న రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు**

**దానర్జనే ధ్యేయ్యంగా రికార్డులు పరిశీలించని అధికారులు**

**వీటిపై ప్రశ్నించాటానికి నాయకులు ప్రజలు పోతే అర్థం కాని పరభాషలో మాట్లాడుతున్న అధికారులు**

**మోద పంచాయితీలో మొత్తం ఇంచుమించు 68 లేఔట్లు**

**కొత్తగా ఏర్పాటు ఆవుతున్న లేఅవుట్లు నాలుగు**

పరిగి మేజర్ న్యూస్

శ్రీ సత్యసాయి జిల్లా మోద పంచాయితీలో రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అనుమతులు లేకుండానే అక్రమ లేఅవుట్లు పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయించడంతో ప్రభుత్వానికి రావాల్సిన కోట్ల రూపాయల ఆదాయం గాలిలో కలిసిపోతుండగా, అదే మొత్తంలో లంచాలు అధికారుల జేబుల్లోకి చేరుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులకు సంబంధించి రెవెన్యూ, పంచాయతీరాజ్, అహుడా శాఖల నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. రోడ్లు, డ్రైనేజీ, ఓపెన్ స్పేస్, పార్కులు వంటి మౌలిక వసతులకు ప్రత్యేకంగా భూమి కేటాయించాలి. అయితే ఇవేవీ పాటించకుండా, కేవలం 'సెటిల్మెంట్' పేరుతో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారులతో కుమ్మక్కై అక్రమ లేఅవుట్లు సృష్టిస్తున్నారు.

03





# బాదనహల్ హగరిని తోడేళ్లలా తోడేస్తున్న ఇసుకాసురులు

**50 ట్రాక్టర్ల ద్వారా మండల పరిధిలోనే ఓచోట డంప్ చేసి రాత్రికి రాత్రికి కర్ణాటక తరలిస్తున్న వైనం**

**నిమ్మకు నీరెత్తినట్ల వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం**

**ఉదయం బాదనహాల్ హాగరి నుంచి ట్రాక్టర్ ల ద్వారా తరలించి ఒక్కో టిప్పర్ 30 వేల నుంచి 40 వేల వరకు జిందాలకు తరలింపు**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు.. బాదన హాల్ హాగరి ని తోడేళ్లలా తోడేస్తున్నారు.. ఒక్కో టిప్పర్ రూ. 30000 నుంచి 40 వేల వరకు కర్ణాటక కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.. ఉదయం బాదనహాల్ హాగరి నుంచి ట్రాక్టర్ల ద్వారా 50 నుంచి 60 ట్రాక్టర్ల ద్వారా తరలించి ఓ చోట డంపు చేసి రాత్రి సమయాలలో టిప్పర్లో కర్ణాటకలోనే జిందాల్, కర్ణాటకలోనే తదితర ప్రాంతాలకు తరలించి లక్షలు ఆర్జిస్తున్నారు...

03

## భక్తి శ్రద్ధలతో హజ్రత్ గులాం షా బాబా వారి చందనోత్సవం..



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: స్థానిక రైల్వేపోర్టర్స్ లైన్ లో వెలసిన హజ్రత్ సయ్యద్ హబీబూర్ రహిమాన్ ఉర్ఫ్ సయ్యద్ గులాం షా ఖాద్రీ బాబా (రఅ) స్వాముల వారి 66వ, ఉరుసు చందనోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం మేరకు రైల్వే కుటుంబాలు అధికంగా ఉండే ప్రాంతాలు,కూడళ్ల మీదుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అశ్వవాహనంపై చందనాన్ని పోర్టర్స్ లైన్ దర్గా వరకు మేళతాళాలతో తీసుకోరాగా, దర్గా పీఠాధిపతులు, నిర్వాహకులు, భక్తాదుల ఆనందోత్సాహాల నడుమ కీలకమైన, పవిత్రమైన చందనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉమ్మడి అనంతపురం కర్నూలు జిల్లాలతో పాటు, కర్ణాటకలోని బెంగళూరు,బళ్ళారి, హోస్పేట, రాయచూరు, యాద్గీర్, గుల్బర్గా, బీదర్ తదితర ప్రాంతాల నుంచి భారీఎత్తున భక్తులు తరలివచ్చి చందనోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన గొప్ప ఖవాలీ కార్యక్రమం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.

## అనంత మీదుగా కాకినాడ-మైసూరు మధ్య ప్రత్యేక బై వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం,కర్నూలు జిల్లాల ప్రజల సౌకర్యార్థం రైల్వేశాఖ కాకినాడ టౌన్-మైసూరు-కాకినాడ టౌన్ మధ్య ప్రత్యేక రైలుసర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. కాకినాడ టౌన్ నుంచి మైసూరు వెళ్ళే నంబర్ 07033 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్ ప్రెస్ మార్చి 02 నుంచి 30 వరకు సోమ,శుక్రవారాల్లో కాకినాడ టౌన్ నుంచి ఉదయం 09:00 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు సాయంత్రం 04:00 గంటలకు మైసూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మైసూరు నుండి కాకినాడ టౌన్ వెళ్ళే నంబర్ 07034 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్ ప్రెస్ మార్చి 03 నుండి 31 వరకు మంగళ,శని వారాల్లో మైసూరు నుండి సాయంత్రం 05:20 గంటలకు బయలుదేరి కాకినాడ టౌన్ కు మరుసటి రోజు రాత్రి 11:00 గంటలకు చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈరైళ్లు సామర్లకోట,రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్,ఆకివీడు, కైకలూరు,గుడివాడ, విజయ వాడ, గుంటూరు, సత్తెనపల్లి,పిడుగురాళ్ల, నడికూడి,మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట్, లింగంపల్లి, వికారాబాద్,తాండూరు, సేడం, యాద్గీర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం ఆదోని,గుంతకల్లు అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు కంటోన్మెంట్, బెంగళూరు సిటీ,కెన్ గేరి, మాండ్య స్టేషన్లలో నిలుస్తాయి.

## సీజన్ వ్యాధులపై అవగాహన



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం చంద్రగిరి గ్రామంలో సీజనల్ వ్యాధులైన డెంగు మలేరియా జ్వరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత ప్రధాన లక్ష్యంగా, దోమలు పుట్టకూడదు, కుట్టకూడదు, అన్న నినాదంతో వారానికి ఒకసారి డ్రై డే పాటించాలని, దోమతెరలు వాడాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఇంటి కిటికీలకు వైర్మెస్ వేయించుకోవాలని రాత్రులందు దోమతెరలు వా డాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్ పి శారదమ్మ, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, అంగన్వాడి టీచర్ సలీమా, ఆశా వర్కర్ సుగణ పాల్గొన్నారు.

## గర్భవతులకు అవగాహన



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల ఉద్దేహాల్ ఆరోగ్య, ఉపకేంద్రం నందు గ్రామీణ పౌష్టికహారం దినోత్సవం నిర్వహించారు. గర్భవతులు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించి ఆస్పత్రిలో కానుపులు గురించి వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి నాగమణి, ఆరోగ్య కార్యకర్తలు జానకి, గోవర్ధన్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తాం..

### అనంతపురం జిల్లాలో 551 అక్రిడిటేషన్ లు మంజూరు.

### కలెక్టర్ , జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్ ఓ.ఆనంద్..



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తామని కలెక్టర్ మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో ఐ.అండ్.పీఆర్ (జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ) ఆధ్వర్యంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశాన్ని కమిటీ ఎక్స్ అఫిషియో సభ్యులు మరియు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ మరియు డిఎంఏసి మెంబర్ కన్వీనర్ ఏ.బాలకొండయ్యతో కలిసి కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో తొలి విడతగా 551 అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది. ఇందులోభాగంగా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఆలోచించి అర్హత కలిగిన వారికి అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరగా, క్రమం తప్పకుండా పత్రికలు, పీరియాడికల్స్ డిఐపిఆర్ఓ కార్యాలయానికి అందచేయాలని, నిజాయితీగా ఉండే వాళ్లకి, ఎలాంటి తప్పులు చేయని వారికి నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశ నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఎస్.మహమ్మద్ అయుఫ్, ఏ.షఫీఉల్లా, సి.రవికుమార్, సి.ప్రతాప్, కె.అనిల్ కుమార్ రెడ్డి, యం.మల్లికార్జునరావు, వి.రామకృష్ణుడు, బి.సురేష్ బాబు, జి.చంద్రశేఖర్, ఎస్ఎండి.రసూల్, ఆర్.రామంజినేయులు, ఆర్వీఎస్.ప్రసాద్, డిఎంహెచ్ఓ కార్యాలయం డిఎంఈఓ, లేబర్ కార్యాలయం ఏసీఎల్ లావణ్య, హౌసింగ్ శాఖ మేనేజర్, ఏపీఎస్ఆర్టీసీ పీవో, ఐ.అండ్.పీఆర్ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, పిఆర్ఓ వి.సూర్యనారాయణ రెడ్డి, టైపిస్ట్ దామోదర్ రెడ్డి, టెక్నీషియన్ కమల్, తదితరులు పాల్గొన్నారు.






## మహిళా నేరాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత..

▸▸ మొదటి పేజీ తరువాయి

చిన్న వయసులో ఉన్న ఆడ పిల్లలను ఒంటరిగా వదిలి వెళ్ళరాదన్నారు. కూలి పనులకు వెళ్లేటప్పు డు బాలికలను అంగన్వాడీ ఇలాంటి సెంటర్లలో వదిలి వెళ్లాలని, అప్పుడేవారికీ రక్షణ ఉంటుం దన్నారు. బాల్యవివాహాలు నేరమని, అబ్బాయికి ఇలాంటి కేసుల్లో 20 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. అమ్మాయిలు చాలా ధైర్యంగా, ప్రోగ్రెసివ్ గా ఉండాలన్నారు. సెల్ ఫోన్లు, సోషల్ మీడియాకు ముఖ్యంగా బాలికలు దూరంగా ఉండాల న్నారు. చీకటిలో, నిర్మానుష్య ప్రాంతంలో బాలికలు, మహిళలు వెళ్లేటప్పుడు ఎవరైనా తమను అనుసరిస్తూ ఉంటే... విజిల్ వేయాలన్నారు. అప్పుడు చుట్టు పక్కల వాళ్ళు వచ్చే రక్షించడానికి వీలవుతుందన్నారు. ఎక్కడ ఎలాంటి ప్రమాదం పొంచి ఉన్నా.. విద్యార్థినిలు, మహిళలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ బాల బాలికలు వ్యక్తిగత క్రమశిక్షణ తప్పకుండా పాటించాలన్నారు. అబ్బాయిలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలన్నారు. బాలికలు, మహిళల ను ఏ రకంగా ఇబ్బందులకు గురిచేసినా కటకటాల పాలు అవుతారన్నారు. సమాజంలో పరస్పర గౌరవంతో మెలగాలన్నారు. ఈ సందర్భంగా ఆర్డిఓ, డిఎస్పి మాట్లాడుతూ మహిళల భద్రత సమాజంలో జరుగుతున్న నేరాలపై తెలియజేశారు. విద్యార్థినిలు నిర్వహించిన పలు సంస్కృత కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ రంగాలలో సేవలందించిన మహిళలను గుర్తించి జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే ప్రశంస పత్రాలు అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం కదిరి పట్టణంలోని వేమారెడ్డి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వీవీఎస్ శర్మ ,డిఎస్పి శివ నారాయణస్వామి, మహిళా డిఎస్పి ఇందిర, పట్టణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్మిత, కదిరి సీడపివో రాధిక, పట్టణ సీఐ నారాయణరెడ్డి, అప్ గ్రేడ్ సీఐ నిరంజన్ రెడ్డి, రూరల్ సీఐ నాగేంద్ర, యస్ఐలు, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి భానూజా, విద్యార్థినీ విద్యార్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న మున్సిపల్ ఛైర్మన్

### 6 వ వార్డులో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం 6 వ వార్డులో శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో నూతన సిసి రోడ్డు పనులకు అంకురార్పణ జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ సంప్రదాయబద్ధంగా భూమి పూజ నిర్వహించి ఈ పనులను ప్రారంభించారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని, వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా...పట్టణ అధ్యక్షులు మాదినేని మురళి ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హనుమంతరెడ్డి,,ఎం కిష్టప్ప, కోనంకి అమరబిందు, గొర్ల గోవింద్, తలారి సత్తి,పాపన్న, శ్రీనివాసులు, నరసింహారాజు, వార్డ్ నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

### - ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జేసీ ఆస్మిత్ రెడ్డి



యాడికి, మేజర్ న్యూస్: యాడికి మండల కేంద్రంలో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి ఎమ్మెల్యే మండలంలోని దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పూలదండలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు. అంబేద్కర్ ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు, యాడికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## బాదనహాల్ హగరిని తోడేళ్లలా తోడేస్తున్న ఇసుకాసురులు

▸▸ మొదటి పేజీ తరువాయి

బాద్నహాళ్ హాగరీ నుంచి ఈ దందా కొనసాగుతుంది.. పట్టపగలే విచ్చలవిడిగా ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్న అధికార యంత్రాంగం నిమ్మకు నీరతునట్లు వ్యవహరిస్తున్న తీరు మండల ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది.. ఓ దందాకి ఓ నాయకుడిగా అద్దం పట్టినట్లు అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు పలు వురిని ఆందోళనకు గురిచేస్తుంది.. అంతా ఇంతా దందా కాదు... ఎవరికి వారే య మునా తీరంగా చందంగా వ్యవహరిస్తున్న అధికారులు ఏమాత్రం అడ్డు అదుపు లేకుండా అనుమతులు లేకుండా తోలు తున్నప్పటికీ ఇసుక కాసురులను పట్టించుకోకపోవడం పట్ల మండలంలో చర్చ నిమిషమైంది... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుకను ప్రభుత్వం ఉచితంగా ఇల్లు కట్టుకోవడానికి, తదితర అనుమతులతో కూడిన వివరించిన విషయం విధితమే... అయినప్పటికీ ఇసుకాసురులు బరితెగించి కర్ణాటక కు తరలించడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయం అవుతుంది... ఈ దందాపై రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణను వివరణ కోరగా అనుమతులు లేకున్న ట్రాక్టర్లను సీజ్ చేసి, అపరాధ రుసుము విధిస్తామన్నారు...





## అహుడా..అసలుందా..??

▸▸ మొదటి పేజీ తరువాయి

**కోట్లలో లంచాల లావాదేవీలు :** ప్రతి లేఔట్‌కు అనుమతుల పేరుతో ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులు, డెవలప్‌మెంట్ చార్జీలు తప్పించుకుంటూ, అదే మొత్తాన్ని లంచాల రూపంలో చెల్లిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు కొందరు అధికారులు ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషిస్తున్నారని సమాచారం.అక్రమ లేఔట్ నిర్మించే వాళ్ళు ఏ మతానికి చెందినవారు అయితే ఆ మతం అధికారులు సపోర్ట్ ఇవ్వడం తో మోసపోతున్న కొనుగోలుదారులు అక్రమ లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు అసలైన బాధితులుగా మారుతున్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. భవిష్యత్తులో లేఔట్ రెగ్యులరైజేషన్ జరగకపోతే, తమ పెట్టుబడి మొత్తం నష్టపోయే ప్రమాదం ఉందని కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం :** ఫిర్యాదులు వస్తున్నా చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అక్రమ లేఔట్లపై నోటీసులు జారీ చేసి, కొద్ది రోజుల్లోనే 'సర్దుబాటు' చేసుకుని కేసులు మూసివేయడం పరిపాటిగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వ చర్యలపై ఆశలు :** అక్రమ లేఔట్లపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులైన అధికారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రాష్ట్ర స్థాయి విచారణ కమిటీ వేస్తే దిమ్మ తిరిగే నిజాలు బయటకు వస్తాయి అమాయక కొనుగోలుదారులను రక్షించేలా ప్రత్యేక విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

ఇలా చూస్తే... అక్రమ లేఔట్లు అధికార–వ్యాపార దోపిడీకి నిదర్శనంగా మారి, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ, సామాన్యుల కలల ఇళ్లను కూల్చేస్తున్నాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

## పారం పాండ్లను పరిశీలించిన జిల్లా ఉద్యానశాఖ అధికారి : ఉమాదేవి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని ఈస్ట్ నరసాపురం, నాయనవారిపల్లి,తరిమెల గ్రామాలలో 2025బి2026 లో ఉద్యాన శాఖ ద్వారా మంజూరైన వ్యక్తిగత నీటి కుంటలను జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి పరిశీలించినట్లు మండల ఉద్యాన శాఖ అధికారి శైలజ తెలియజేశారు. రైతుసేవ సిబ్బందితో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ లో భాగంగా వ్యక్తిగత నీటి కుంటల యూనిట్లను సందర్శించినట్లు తెలియజేశారు. తక్కువ సాగునీటి వసతి గల రైతులకు వర్షపు నీటిని నిలువ చేసుకొని వేసవి కాలంలో నీటి ఎద్దడి నుండి పండ్ల తోటలను సంరక్షించు కోవడంలో ఈ ఫారం పాండ్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం రాయితీ కూడా అందిస్తున్నట్లు రైతులకు వివరించారు.రైతులతో చీని పంటలో చేపట్టవలసిన సాంకేతిక యాజమాన్య పద్ధతులు, పూత,పిందే సమయంలో చేపట్టవలసిన పద్ధతులపైన అదేవిధంగా తెగుల నివారణ పైన రైతులతో చర్చించి సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో రైతులు రైతు సేవ సిబ్బంది ముని కుమార్, చంద్రకళ ,జయంతి, నాగశేషు పాల్గొన్నారు.

## గరికపాటి ఆధ్యాత్మిక వేదికను పరిశీలించిన ఎమ్మెల్యే

▸▸ మొదటి పేజీ తరువాయి



ప్రవచనాలను వినిపించేందు కు పట్టాభిరామ ఆలయ కమిటీ చైర్మన్ అవి నాష్ చౌదరి ఆధ్వర్యంలో ఈ మహోత్తరమైన ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రజల మధ్య జరగడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జగదీష్, జిల్లా కలెక్టర్ ఆనంద్, హాజరు కావడంతో డీఎస్పీ రవిబాబు గట్టి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి, ఏర్పాటు చేస్తున్నారు. గరికపాటి నరసిం హారావు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమానికి, పెద్ద సంఖ్యలో,ప్రజలు భక్తాదు లు, పాల్గొంటున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అవినాష్ చౌదరి పేర్కొన్నారు

## బోర్ డ్రిల్లింగ్ ప్రమాదం.. రైతు దుర్మరణం





బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్: మండలం లోని బైరసముద్రం గ్రామంలో పెను విషాదం చోటుచేసుకుంది. గురువారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో ఒక రైతు తన పొలంలో బోర్ డ్రిల్లింగ్ పనులు చేపట్టాడు. ఆ సమయంలో అక్కడే నిలబడి చూస్తున్న అంజప్ప అనే రైతు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. బోర్ డ్రిల్లింగ్ యంత్రం ఆపరేటర్లు పైపును మార్చుతున్న సమయంలో అంజప్ప బోరు పాయింట్ వద్దకు వెళ్లి పరిశీలిస్తుండగా, డ్రిల్లింగ్‌కు ఉపయోగిస్తున్న భారీ పైపు అతనిపై పడింది. ఈ ఘటనలో అంజప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న బ్రహ్మసముద్రం మండలం పరిధి పోలీసు అధికారులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి విచారణ చేపట్టారు. ఈ ప్రమాదంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## అనధికార లే ఔట్ల పై చర్యలేవి ?

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంకు అనుకుని ఉన్న అనంతపురం రూరల్ మండల పరిసర గ్రామాలలో.. అనధికార లేఅవుట్లు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. నిబంధనల ప్రకారం.. ల్యాండ్ కన్వర్షన్, పంచాయతీ అనుమతి, ఆవుడా అప్రూవల్ తీసుకుని.. వేయాల్సిన లేఔట్లను... ఎలాంటి అనుమతులు తీసుకోకుండా... అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల పేర్లు చెప్పి... రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గ్రామస్థాయిలలోని అధికార పార్టీ చోటా నాయకులు కుమ్మక్కై... వ్యవసాయ భూములు, గతంలో పెండింగ్లో ఉన్న భూముల్లో .. ప్లాట్లు వేసి.. జోరుగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. కొన్ని లేఔట్లలో.. అయితే మరింత.. ముందడుగు వేసి.. అనుమతులు రాకుండానే. ఏకంగా.. భవనాలు కూడా కడుతున్నారు. అయితే అన్ని తెలిసినా.. గ్రామస్థాయిలో కూడా.. సంబంధిత పంచాయతీ అధికారులు చూసి చూడనట్లు.. వ్యవహరిస్తుండడం.. వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు అధికారులు మాత్రం నామమాత్రపు నోటీసులతో సరిపెట్టుకుంటున్నారు. ఇలా అనేక కారణాలతో.. పంచాయతీకి, ఆహుడా ఆదాయానికి భారీగా గండి పడుతుంది. జిల్లా స్థాయి అధికారులు.. అనధికారాలు లేఔట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని.. సమావేశాలలో పదేపదే తెలియజేస్తున్నా.. మండలం మండల వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో.. అనధికార లేఔట్ లపై పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రత్యేక అలంకరణలో ఓబులాపురం మహాలక్ష్మి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓబులాపురం సమీపంలోనే వెలిసిన మహాలక్ష్మి అమ్మవారు శుక్రవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇచ్చారు... ఉదయం నుంచి అమ్మవారికి గంగపూజ, గోపూజ, ప్రత్యేక హోమాలు, నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటన తెలిపారు. సరిహద్దు ప్రాంతం కావడంతో కర్ణాటక ఆంధ్ర నుంచి పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నట్లు వివరించారు.

## కూడేరులో ఉపాధి హామీ సామాజిక తనిఖీ బహిరంగ ప్రజా వేదిక..



డ్వామా పిడి సలీం బాష

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం యందు ఉపాధి హామీ పథకం అమల్లో భాగంగా 2024 ఏప్రిల్ ఒకటో తారీకు నుండి 2025 మార్చి 31 వరకు మధ్యకాలంలో చేపట్టిన పనులపై శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక ను అధికారులు నిర్వహించారు. కూడేరు మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు గాను వేతనాల రూపంలో రూ:3,97,52,195, సామాగ్రి రూపంలో రూ:5,27,34,190, మొత్తం: 9,24,86,385/- రూపాయలు ఖర్చు చేయగా వీటిపై 18వ విడత సామాజిక తనిఖీ బృందం వారు తనిఖీ చేసిన నివేదికలపై ప్రిసైడింగ్ అధికారి సలీం బాషా బహిరంగ ప్రజా వేదిక నందు నిర్ణయాలు తీసుకుంటూ ఫైన్ రూపంలో రూ. 65,500, మరియు రూ. 49,429, రూపాయలను రికవరీ ఆదేశించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి సుధాకర్ రెడ్డి డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీనివాసులు,అంబుడ్స్ మాన్ పద్మనాభ రెడ్డి, ఎంపీడీవో కుళాయి స్వామి, ఏపీడి చెన్నకేశవులు, ఎస్ఆర్పి నీలకంఠ, ఏపీవోలు పోలేరయ్య, తులసి ప్రసాదు ఉపాధి సిబ్బంది తనిఖీ సిబ్బంది అదేవిధంగా ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పోలీసులపై కత్తితో దాడి..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ దాడిలో సిఐ ఆంజనేయులు ఛాతీపై,చేతికి గాయమైంది. ఆత్మరక్షణలో భాగంగా నిందితుడిని మోకాలి పై కాల్పులు జరిపి అతనిని అదుపులోకి తీసుకొని ఆసుపత్రికి తరలించారు. అనంతరం సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఘటన స్థలాన్ని పరిశీలించాడు. పోలీసులపై జరిగిన నిందితుడు కావడి నాగేంద్ర పై జిల్లాలో 41 కేసులు నమోదయ్యాయని , కర్ణాటక రాష్ట్రం లో నిందితునిపై ఉన్న కేసులతో కలిపి మొత్తం 70 కేసులు నమోదైనట్లు తెలుస్తోంది.

**గాయపడిన పోలీసులను ఎస్పీ పరామర్శ :** గ్యాంగ్ రేప్ నిందితుడు కావడి నాగేంద్ర దాడిలో గాయపడిన సిఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రవి ని ఎస్పీ సతీష్ కుమార్ హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఘటన జరిగిన నేపథ్యాన్ని ఆయన బాధితులను అడిగి తెలుసుకున్నారు.చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని, నిందితుడు దాడికి పాల్పడడంతో ప్రాణ రక్షణ లో భాగంగా సిఐ ఆంజనేయులు తొలుత గాల్లోకి కాల్పులు జరిపి తర్వాత నిందితుడి మోకాలి పై కాల్పులు జరిపి నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ తెలియజేశారు. చట్టపరంగా నిందితుడికి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ సతీష్ కుమార్ స్పష్టం చేశారు. అదేవిధంగా గాయపడిన కానిస్టేబుల్ సిఐను హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఫోన్ చేసి పోలీసులు చేసిన సాహసాన్ని అభినందించి వారి ఆరోగ్య క్షేమ సమాచారాన్ని కనుగొని ఉన్నతమైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులు అనేకమంది కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా పోలీసులు కర్తవ్యం నిర్వహణ కోసం ప్రాణాలను సహితం లెక్కచేయకుండా పోరాడిన వైనాన్ని ప్రజలు పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## 75వ డైమండ్ జూబ్లీ వేడుకలు

### సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండలంలోని పిసి ప్యాపిలి కొత్తకోట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం ఓబులేష్ ఆధ్వర్యంలో 75వ డైమండ్ జూబ్లీ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా హెచ్ఎం ఓబులేష్ ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో చదువుల తల్లి సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కోసం భూమి పూజలు నిర్వహించారు. విగ్రహ దాత కె.సి ప్రశాంత్ రెడ్డి చొరవతో సరస్వతి అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, హేమ లక్ష్మమ్మ, భీమ లింగమ్మ, చంద్రశేఖర్, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ మంజునాథ స్వామి ధ్వజస్తంభ వార్షికోత్సవం





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల ంలోని శ్రీ మంజునాథ స్వామి ఆలయం లో వైభవంగా ధ్వజస్తంభ వార్షికోత్సవం కార్యక్రమం నిర్వహించారు. శ్రీ మంజు నాథ స్వామి ధ్వజస్తంభ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం ఉదయం 6 గంటల నుండి శ్రీ మంజునాథ స్వామి ఆలయం ధ్వజస్తంభం ముందర పురోహితులు చిరంజీవి స్వామి ఆధ్వర్యంలో భక్తుల నడుమ గణపతి పూజా, పుణ్య హవాచనం, శ్రీ మంజునాథ స్వామి ఏక వార రుద్రాభిషేకం, పలాభిషేకం, కలశస్థాపన, ఋత్విక్ గర్వణశీ, గణపతి హోమం నవగ్రహహోమం, మృత్యుంజయహోహం, పూర్ణహుతి, వైభవంగా నిర్వహించారు అనంతరం మహా మంగళహారతి, తీర్థప్రసాద్వినియోగం, వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ స్వామివారి ఉత్సవ విగ్రహాని ఉంచి పురవీధుల గుండా భజన పాటలతో భజనలు చేసుకుంటూ స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. అలాగే శివ స్వాములచే అగ్నిగుండ ప్రవేశం రాత్రి 8:30 గంటలకు నిర్వహించబడుననీ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## రైతు విశిష్ట గుర్తింపు కార్డు ఉంటేనే వ్యవసాయ పథకాలకు అర్హత

### మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య



విడపనకల్, మేజర్ న్యూస్ : మండలంలోని ప్రతి రైతు స్థానిక రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి రైతు విశిష్ట గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఏవో హెచ్ పెన్న య్య విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు జరుగుతుందని, రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రతి రైతుకు అవసరమని గుర్తు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ నుంచి రైతుకు పిఎం కిసాన్, ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు అందాలంటే రైతు విశిష్ట గుర్తింపు కార్డు ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. ఇప్పటిదాకా రైతు విశిష్ట గుర్తింపు కార్డు నమోదు చేయించుకొని రైతులు తమ పరిధిలోని గ్రామ రైతు సేవ కేంద్రానికి వెళ్లి ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పిస్తే, వ్యవసాయ సిబ్బంది ఏపీ ఎఫ్ ఆర్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నందు నమోదు చేసి విశిష్ట గుర్తింపు సంఖ్య తెలియజేస్తారని చెప్పారు. ప్రతి రైతు ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా రైతు విశిష్ట గుర్తింపు కార్డు నమోదు చేయించుకోవాలని మరోసారి మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య వెల్లడించారు.

## ముగిసిన మండల స్థాయి విద్యాంజలి 2.0శిక్షణ కార్యక్రమం




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం నందు ఎంఈఓ హరికృష్ణ, హెచ్ఎం వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు సీఎం ఓ చంద్రశేఖర్, ఏఎమ్ఓ నారాయణస్వామి పాల్గొనగా రీసెర్చ్ పర్సన్స్, వజీర్ భాష నాగరాజు వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల అభివృద్ధి పనులకు ప్రజలను ఏ విధంగా భాగస్వాములు చేయాలి పాఠశాల అభివృద్ధికి దాతలు సహకారం ఏ విధంగా పొందాలని అనే అంశాలపై శిక్షణ కార్యక్రమంలో వివిధ అంశాలపై క్లుప్తంగా వివరించడం జరిగింది. కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వసూళ్లతో సిల్వర్ జూబ్లీ వేడుకలు..

## ఒక్కో క్యాడర్ కు ఒక్కో రేటు...

**ప్రభుత్వ మెడికల్ కళాశాలలో గత ఏడాది తీవ్ర దుమారం రేపిన సిల్వర్ జూబ్లీ వేడుకలు**

**గుట్టు చప్పుడు కాకుండా నిర్వహణపై అనేక అనుమానాలు**

**ప్రజా ప్రతినిధులకు సైతం కమిటీ సభ్యుల ఆహ్వానంపై మల్ల గుల్లాలు**




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఏకంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఉన్న ఏకైక ప్రభుత్వ మెడికల్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల వ్యవహారం పై వసూళ్ల దందా మీద తీవ్ర దుమారం రేపుతోంది. గత ఏడాదిలో సిల్వర్ జూబ్లీ ని పూర్తి చేసుకున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించి వేడుకల నిర్వహణకు సంబంధించిన వ్యవహారాన్ని అత్యంత దౌర్భాగ్యంగా భారీ వసూళ్లకు పాల్పడ్డారని విమర్శలు వినిపించాయి. ఇందులో భాగంగా గతంలో ఇక్కడ ఉన్నతాధికారిగా వ్యవహరించిన సదరు అధికారి జిల్లాలోని ప్రధాన వైద్యశాలలలో ఏకంగా ప్రతి ఒక్కరికి ఒక రేటును నిర్దేశించి వసూళ్లకు పాల్పడినట్లుగా భారీ ఎత్తున ఆరోపణలు వినిపించాయి. అంతేకాకుండా నగరంలోని ప్రధాన వైద్యశాలల్లో జోల పెట్టుకుని దందాకు పాల్పడ్డారనే విమర్శలు భారీ ఎత్తున చెక్కర్లు కొట్టాయి. వీటికి తోడు ప్రభుత్వం మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఒక్కో ఉద్యోగి ప్రొఫెసర్లతో సహా ప్రతి ఒక్కరికి ఓ రేటును నిర్దేశించి వారితో భారీ వసూళ్లకు పాల్పడినట్లుగా తీవ్రమైన విమర్శలు వెలువత్తాయి. ఇందుకు సంబంధించి ప్రజా ప్రతినిధులకు కూడా ఇందులో వాటా ఉందని బహిరంగంగా స్పష్టం చేశారు. ఇంతే కాకుండా ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఒక్కొక్కరు 5 వేల చొప్పున అందించాలని ఏకంగా సర్క్యులర్ వేసి వసూళ్లు చేసినట్లుగా తీవ్ర ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పైలాన్ ఏర్పాటుకు సంబంధించి సిల్వర్ జూబ్లీ ముగిసిన తరువాత కొత్త పంథాతో నిర్వహించడంపై సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### గుట్టుచప్పుడు కాకుండా నిర్వహణ..

ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు అన్ని ఏర్పాట్లు గుడ్డు చప్పుడు కాకుండా నిర్వహించేందుకు సంబంధిత అధికార యంత్రాంగం చర్యలు చేపట్టారు. దీనికి ప్రధాన కారణం దీని నిర్వహణ మాటున భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడినట్లుగా ఆరోపణలు రావడంతో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రధానంగా పత్రికల ప్రతినిధులకు సమాచారం కూడా అందించకుండా దౌర్భాగ్యంగా వ్యవహరించారని వారిపై తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. గతంలోనూ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జరిగిన ఓ కార్యక్రమానికి కనీసం సమాచారం కూడా అందించకపోవడంపై సర్వత్ర విమర్శలు వెలువత్తాయి. మరోసారి అదే విధంగా వారు వ్యవహరిస్తున్న తీరుతో మీడియా ప్రతినిధులు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జరుగుతున్న దౌర్భాగ్యాన్ని వర్ణించేందుకు సిద్ధంగా ఉన్నట్టుగా తెలుస్తోంది.

### ప్రజా ప్రతినిధులకు సైతం కమిటీ సభ్యుల ఆహ్వానం

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులు**

ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధించిన సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా సంబంధిత ఉన్నతాధికారి చొరవతో ఈ కార్యక్రమం నిర్వహించాల్సి ఉంది. కానీ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులకు వేడుకలకు సంబంధించిన ఆహ్వానం పలకడంపై ప్రజా ప్రతినిధులలో తీవ్ర వ్యతిరేకత వెల్లువెత్తుతోంది. వారు వారి మాట వినడం లేదని తాము చెప్పినట్లుగా వ్యవహరించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో వారిపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తారనే భయంతోనే వారిని కనీసం ఆహ్వానించేందుకు కూడా వెళ్లలేదని విమర్శిస్తున్నారు. పెద్ద కార్యక్రమం రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నేపథ్యంలో వారు తప్పని పరిస్థితుల్లో హాజరయ్యే పరిస్థితి నెలకొంది. గతంలోనూ ప్రభుత్వ మెడికల్ కళాశాల వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. ఇందులో అవినీతి అక్రమాల కు పాల్పడినట్లుగా రుజువు కావడంతో ఇక్కడ ఉన్న ఉన్నతాధికారిని బదిలీ చేసి చేతులు దులుపుకున్నారు.

## భక్తులుగా మాత్రమే కాకుండా ధర్మ పరిరక్షకులుగా మారుదాం..

**హిందూ ధర్మాన్ని కాపాడడం అంటే ఇతర మతాలకు వ్యతిరేకం కాదు..**

**జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రతి భక్తుడి పై ధార్మిక బాధ్యత ఉంది అని జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపును అందుకొని సనాతన ధర్మాన్ని పాటిస్తూ భక్తులుగా మాత్రమే కాకుండా ధర్మ పరిరక్షకులుగా మారాలని జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ అన్నారు. మన ధర్మాన్ని, హిందూ మతాన్ని కాపాడడం అంటే ఇతర మతాలకు ఏమాత్రం వ్యతిరేకం కాదని వరుణ్ స్పష్టం చేశారు. ప్రతీ సగటు హిందువు మనసులో ఉన్న అలసత్వం, నుంచి బయటకు రావాల్సిన సమయం వచ్చింది. మనందరిలో దేవుడిపై భయం ఉంది. ధర్మంపై గౌరవం ఉంది. కానీ హిందూ దేవతలను అవమానించినప్పుడు లేదా మన ధర్మాన్ని ఎగతాళి చేసినప్పుడు, మన బాధను మనలోనే దాచుకొని, కర్మ చూసుకుంటుందని అనుకొని మౌనంగా ముందుకు సాగుతున్న వైఖరికి ఇక స్వస్తి పలకాలి అన్నారు.ఈ విధానం ఖచ్చితంగా మారాలి. కులం, మతం, ప్రాంతం, భాషల ద్వారా మనం విడిపోయినట్టుగా కనిపించినా.. మనందరి ధర్మం ఒకటే, దేవతలు ఒక్కరే. మన ధర్మం, మన విశ్వాసం తప్పుడు ఆలోచనలతో అపహాస్యం చేయబడినప్పుడు, మన వేదనను, బాధను బహిరంగంగా వ్యక్తపరచడం మన నైతిక బాధ్యత. అలాంటి సందర్భాల్లో మౌనం పాటించడం మనందరి సహనాన్ని బలహీనంగా చూపిస్తుంది. మనం కేవలం భక్తులుగా మాత్రమే కాకుండా, మన ధర్మ పరిరక్షకులుగా మారాలని, హిందూ ధర్మాన్ని కాపాడటం అంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదు. కేవలం మన ధర్మాన్ని మనం రక్షించుకోవడమే అవుతుందని వరుణ్ పునరుద్ఘాటించారు.

## బూదిగుమ్మలో శ్రీ సీతారాముల కళ్యాణం





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో వెలసిన బూదిగుమ్మ శ్రీ ఆంజనేయ స్వామి మూడు రోజులు ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు శుక్రవారం మాఘ బహుళ షష్టి ఉదయం శ్రీవారికి వేకువ జామున శుద్దోదక స్నానం, పంచామృతాభిషేకాలు, స్వామివారి అలంకారణములు, అష్టోత్తర కుంకమర్చనలు, పురోహితులు జ్ఞానేశ్వర్ స్వామి నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం, నివేదన, మహా మంగళహారతి నిర్వహించి, వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద అందించారు ఉదయం 9 గంటలకు భక్తుల నడుము, పురోహితులు వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం శ్రీ స్వామివారి ప్రదోష కాలపూజ, కుంకుమార్చన, పుష్పార్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాత్రికి నివేదన, తీర్థప్రసాద్వినియోగం నిర్వహించారు, పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారినీ దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి బాబు, చైర్మన్లు ఎర్రిస్వామి, శివ శంకరప్ప, పురోహితులు జ్ఞానేశ్వర్ స్వామి వాసుదేవరావు సలహాదారుడు మురళి కృష్ణ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మీ భూమి.. మీ హక్కు" కార్యక్రమం లో పాల్గొన్న సంయుక్త కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని మొటుకుపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పాల్గొన్నారు.



రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను జిల్లా జాయింట్ కలెక్టర్ రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొటుకు పల్లి గ్రామానికి చెందిన 71 మంది రైతులకు క్యూ ఆర్ కోడ్ వంటి ఆధునిక భద్రతా లక్షణాలతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది.అలాగే గ్రామానికి చెందిన రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో కదిరి రెవెన్యూ డివిజనల్ అధికారి వి.వి.యస్. శర్మ , కదిరి తహసీల్దార్ రెడ్డి శేఖర్ రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఈద్గాలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని ముస్లిం ఈద్గాహ్ ఖబ్రస్థాన్ నందు శుక్రవారం ఈద్ నమాజ్ చేసుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నమాజ్ చదువుకు నేందుకు సుమారు రూ. 50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు ఫ్లాట్ ఫామ్ పనులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. అలాగే ఈద్గా మైదా నంలో షబేబరాత్, షబే ఖదర్,రోజున ప్రార్థనల కోసం వెళ్ళేవారికి, రాత్రి పూట దహన సంస్కారాలకు విద్యుత్ ఇబ్బంది లేకుండా ఖబ్రస్థాన్ చుట్టూ 4 బటర్ ఫ్లై హైమస్ లైట్లుకు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఈద్గా కమిటీ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఖాజీలు మౌలానానూరూ రేహ్మాన్, మౌలానా అబ్దుల్ రెహ్మాన్, మౌలానా అబ్దుల్ రెహ్మాన్ ఉమ్రి,పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్ ఖాసిం, సీఏ ఇస్మాయిల్, ఆల్ఫా ముస్తఫా, మైనార్టీ నాయకులు పీరా, ఖాదర్బాష,నౌషాద్,షానవాజ్, తదితరులు ముస్లిం మైనార్టీ నాయకులు,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలి -డి ఎల్ డి ఓ వెంకటరత్నం



**ఎన్ పికుంట, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలోమౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులు అని జిల్లా డివిఎల్.డి.ఓ వెంకటరత్నం పేర్కొ న్నారు. శుక్రవారం వెలచలమల, గౌకనపేట, మర్రికొమ్మదిన్నే గ్రామాలలో సచివాలయ సిబ్బంది ఇంటింటి సర్వే చేపట్టిన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సర్వే పగడ్బందీగా నిర్వహించాలని, అదేవిధంగా ఏ వీధిలో చెత్తాచెదారం లేకుండా, తాగునీటి సమస్యను లేకుండా చూడాల్సిన బాధ్యత పంచాయితీ కార్యదర్శి చూసుకోవాలని ఆదేశించారు. సకాలంలో సర్వే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి మాధవరెడ్డి, కార్యదర్శులు అనిల్ కుమార్, జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై నేరాల పట్ల సమావేశం: ఎస్సై కృష్ణమూర్తి

ఎన్ పి కుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పి కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం యంత్రం మహిళల సమావేశం ఎస్సై కృష్ణమూర్తి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నేడు మహిళలపై జరుగుతున్న సంఘటనలను పై పల సూచనలు చేశారు. మహిళలు ఆపదలో ఉన్న సమయంలో మా దృష్టికి ఫోన్ కాల్ ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. అక్కడికి మేము చేరుకొని ఆదుకుంటామని తెలిపారు. మా ఫోన్ కాల్ నెంబర్ ప్రతి గ్రామంలోనూ గోడలపై ప్రదర్శిస్తామని తెలిపారు. ఎలాంటి సంఘటనలకు కాకుండా ధైర్యంగా ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్య క్రమంలో కానిస్టేబుల్ శేఖర్, రమణ, అమల తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కర్త కావాలి

### మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రస్తుత ఆధునిక సాంకేతిక డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థి తన అభిరుచి, మేధాశక్తితో సమాజానికి ఉపయోగపడేలా ఆవిష్కరణల రూపకర్తగా నిలవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంత్రి సత్య కుమార్ కలెక్టర్ తో కలిసి సందర్శించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్ ప్రపంచంలో భారతదేశాన్ని అగ్ర స్థానంలో ఉంచడానికి ప్రధాని నరేంద్ర మోడీ ఆత్మ నిర్భర్, సబ్కా సాత్ సబ్కా వికాస్, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలని చేపట్టడం జరిగిందన్నారు. గతంలో గుండు సూది కావాలన్నా, ఏదైనా ఎలక్ట్రానిక్ పరికరాలు కావాలన్నా, దేశ భద్రతకు వినియోగించే శక్తివంతమైన ఆయుధాలు కావాలన్నా ఇతర దేశాలపై ఆధారపడి పరిస్థితి ఉండేదని, ప్రధాని నరేంద్ర మోడీ మార్గనిర్దేశంతో చేపట్టిన విధానాల వలన, ఆధునిక సాంకేతిక పరికరాల రూపకల్పన లో, అత్యంత శక్తివంతమైన ఆయుధ సామాగ్రి తయారీలో భారత్ అగ్రస్థానంలో ఉందన్నారు. ఆత్మ నిర్భర్ పథకం ద్వారా దేశంలో ప్రస్తుతం నూతన ఆవిష్కరణలు, వేలాదిగా అంకుర సంస్థలు నానాటికీ తమ ప్రతిభ చాటుతూ ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తున్నాయన్నారు.ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు విధానాల ద్వారా భవిష్యత్తులో తాను ఉపాధి పొందుతూ పలువురికి ఉపాధి కల్పించేలా నూతన ఆవిష్కరణలను, అంకురాలను రూపొందించాలన్నారు. ఆధునిక సాంకేతిక ప్రపంచ స్థాయి విదేశీ విద్య దేశంలో అందించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి నరేంద్ర మోడీ



నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రస్తుతం పదో తరగతి పరీక్షలలో100శాతం ఉత్తీర్ణత సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తోందని, పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడు లు, ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాసిన ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో విద్యాభివృద్ధి ద్వారా విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయి చేరు కోగలరని ఆశయంతో పాఠశాలల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. తన వంతు సామాజిక బాధ్యతగా నియోజకవర్గంలోని పదవ తరగతి విద్యార్థులకు సొంత నిధులు వెచ్చించి సైకలు అందించడం జరిగిందని భవిష్యత్తులో విద్యార్థుల అవసరాలు తీర్చడానికి తన వంతు సాయం అందిస్తానని తెలిపారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న వసతులు సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం తదితరాలపై ఆరా తీశారు. అనంతరం బాలికోన్నత పాఠశాల, విద్యార్థుల రక్షణ నిమిత్తం ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఆర్డిఓ మహేష్, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, టిడిపి మండల కన్వీనర్ ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, జడ్పిటిసి తిరుమల సేవే నాయక్. సంధిం టి శ్రీనివాస్, హరీష్ బాబు, హెచ్ఎం రమాదేవి, ఎంఈఓ రమణప్ప, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈకేవైసీ ప్రక్రియను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో రీ--సర్వే పూర్తైన పంతులచెరువు, తవళంమర్రి రెవెన్యూ గ్రామాలలో డ్రాఫ్ట్ పట్టదారుపాసు పుస్త కాలకు సంబంధించి ఈ-కెవైసీ ప్రక్రియతీరును శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పరిశీలించడం జరిగింది.ఈ సంద ర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



జాయింట్ ఎల్పిఎం లో ఉన్న భూసంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకడ్రైవ్ నిర్వహించి, ఎల్పిఎంలను విభజించడం ద్వారా సమస్యలను పరిష్క రిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.అనంతరం యూని ఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రక్రియ జరుగుతున్నతీరును పర్యవేక్షించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో సచివాలయ సిబ్బంది అందరూ పాల్గొనాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వివిఎస్ శర్మ, తహసీల్దార్ రవినాయక్,ఆర్ఐ లక్ష్మీదేవి, కార్యదర్శి ఉమాదేవి, వీఆర్వోలు సుశీల,ముబారక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ లబ్ధిదారులతో కేంద్ర విజిలెన్స్ అధికారులు ముఖాముఖి ఆరా



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండల పరిధిలోని జమ్మలబండ గ్రామంలో రేషన్ దుకాణ నెంబర్ 1260013 చౌక ధాన్యపు డిపోను శుక్రవారం స్పెషల్ ఆఫీసర్ రామాంజనేయులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ సరుకుల నిల్వలను పంపిణీ విధానంలో రేషన్ దుకాణాలలో అందిస్తున్న సరుకుల పంపిణీ సక్రమంగా జరుగుతోందా లేదా అనే అంశాలను కేంద్రం బృందం పరిశీలించారు. రేషన్ కార్డు లబ్ధిదారులు రేషన్ షాప్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై గ్రామ ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ నిర్వహించారు. రేషన్ షాపులో లబ్ధిదారులతో ప్రభుత్వం నిర్ణయించిన ధరలలో అందుతున్నాయా లేదా తూకాల్లో ఇబ్బందులు ఉన్నాయా నిత్యవసర సరుకులు సమస్యల పై రేషన్ దుకాణంలోని లబ్ధిదారులు ముఖాముఖిన పాల్గొన్నారు.

## మానవత్వానికి ప్రతీక రమామని చారిటబుల్ ట్రస్ట్

**లేపాక్షి మేజర్ న్యూస్ :** రమామని చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ మానవత్వానికి ప్రతీక గా నిలిచారు. గత రెండు సంవత్సరాలుగా మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతివారం గర్భవతులకు నిర్వహించే వైద్య పరీక్షల అనంతరం అన్నదాన కార్యక్రమం చేపడుతున్నారు.



పుట్టబోయే బిడ్డ పౌష్టికా ఆహారం లోపం తో పుట్ట కూడదని పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ ,గర్భవతులకు పౌష్టిక ఆహారం యొక్క విలువలు తెలియజేసి భోజన సదుపాయం కల్పించారు.ఈ విషయమై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందిస్తున్నారు. అదేవిధంగా శుక్రవారం వైద్య పరీక్షలకు వచ్చిన 75 మంది గర్భవతులకు పౌష్టిక ఆహారాన్ని అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆయన మిత్రులు పాల్గొనడం జరిగింది .

# రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు

**.వైసీపీ నేతలపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం**

**కుంటిమద్ది చెరువును పరిశీలించి గంగపూజ చేసిన ఎమ్మెల్యే**



**రామగిరి మేజర్ న్యూస్** రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలంలోని కుంటిమద్ది చెరువును ఆమె పరిశీలించి గంగపూజ నిర్వహించారు. చెరువు ఆయకట్టు కింద సాగవుతున్న పంటల వివరాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాయలసీమకు ఏదో ద్రోహం జరిగిపోయిందని ఊగిపోతున్న వైసీపీ నాయకులకు కళ్ల ముందే ఇంత పెద్ద ఎత్తున హంద్రీనీవా నీరు పారుతున్న దృశ్యాలు కనిపించడం లేదా అని నిలదీశారు. కరవుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాకు ఈ రోజు 40టీఎంసీల మేర నీరు వస్తోందంటే.. అది ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు వలనేనన్నారు. గత ఐదేళ్లలో సీమకు నీరందించే ప్రాజెక్టులపై ఎంత ఖర్చు చేశారో చెప్పగలరా అని నిలదీశారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు గత ఐదేళ్లలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 804కోట్లతో రెండు రిజర్వాయర్ల నిర్మాణంతో పాటు పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమయ్యాయన్నారు. కొంతవరకు భూసేకరణతో పాటు 30శాతం కాలువ త్రవ్వకం పనులు కూడా జరిగాయన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కనీసం సెంటు భూమి సేకరించలేదు, తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. పైగా పుట్ట కనుమ, సోమవాండ్లపల్లి రిజర్వాయర్ల స్థానంలో పుట్టకనుమ రద్దుచేసి కొత్తగా దేవరకొండ, ముట్టాల, గౌరిదిండ్ల రిజర్వాయర్లు తెస్తామని ప్రగల్భాలు పలికారన్నారు. కానీ రిజర్వాయర్లు కాదు కదా.. కనీసం సెంటు భూమి కూడా సేకరించలేదన్నారు. అసలు వైసీపీ నాయకులు మాట్లాడేందుకు ఏమీ లేక రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తలకెత్తుకున్నారన్నారు. అనుమతులు లేకుండానే మట్టి పనులు చేసి రూ.900 కోట్లు కొల్లగొట్టారని విమర్శలు చేశారు. వాస్తవంగా ఈ ప్రాజెక్టును అనుమతులు లేని కారణంగా 2020లోనే ఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వ 19 నెలలపాలనలో రూ.8 వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసిందన్నారు. అంతేకాకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని రిజర్వాయర్లలో నీరు ఉండేలా చేశారన్నారు. ప్రస్తుతం వైసీపీ నేతలు తమ ఉనికి కోసమే ఛలో పోతిరెడ్డిపాడు లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రాజెక్టుల విషయంలో వైసీపీ నాయకులతో చెప్పించుకునే స్థితిలో ఈ ప్రభుత్వం లేదని.. ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం అన్ని ప్రాజెక్టులను మళ్లీ పట్టాలెక్కించిందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# నారసింపల్లి వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండలంలో నారసింపల్లి శుక్రవారం గ్రామంలోని వృద్ధాశ్రమంలో భారీ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. వృద్ధులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో ఆశ్రమంలోని వృద్ధులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా: మానసిక ఆరోగ్య పరీక్షలు వృద్ధాప్యంలో వచ్చే మానసిక ఒత్తిడి, ఆందోళనలపై అవగాహన కల్పించి చికిత్స అందించారు. కంటి దంత పరీక్షలు కంటి చూపు సమస్యలు ఉన్నవారిని గుర్తించి, దంత వ్యాధులతో బాధపడుతున్న వారికి తగిన సూచనలు చేశారు. సాధారణ పరీక్షలు ప్రతి ఒక్కరికీ బీపీ (రక్తపోటు), షుగర్ (మధుమేహం) మరియు ఇతర రక్త పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులతో పాటు పలువురు వైద్య సిబ్బంది చురుగ్గా పాల్గొన్నారు: జిల్లా అర్బీస్కే ప్రోగ్రామ్ ఆఫీసర్ సునీల్, మానసిక వైద్య నిపుణులు విష్ణు, కంటి వైద్య నిపుణులు. రాముడు, మండల వైద్యులు గోవర్ధన్ నాయుడు , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

**ఎంఈఓ ప్రసన్నకుమార్ నాయుడు**

చెన్నేకొత్తపల్లి :(మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల మరియు మోడల్ స్కూల్ లను మండల విద్యాశాఖాధికారి ప్రసన్నకుమార్ నాయుడు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన అనంతరం, పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.వార్షిక పరీక్షలు దగ్గరపడుతున్న నేపథ్యంలో విద్యార్థులు అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రణాళికాబద్ధమైన చదువు: పరీక్షల సమయంలో సమయం చాలా విలువైనదని, ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. భయం వీడండి: వార్షిక పరీక్షలను చూసి ఆందోళన చెందవద్దని, ఉపాధ్యాయులు చెప్పే మెళకువలను పాటిస్తే సులభంగా ఉత్తీర్ణత సాధించవచ్చని భరోసా ఇచ్చారు. ప్రత్యేక శ్రద్ధ: వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి విద్యార్థి కనీసం 'పాస్' మార్కులు పొందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి సువర్ణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వర్ణలత పాల్గొన్నారు. వారు పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని, నిర్వహిస్తున్న స్పెషల్ క్లాసుల వివరాలను ఎంఈఓ కి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇద్దరు బైకు దొంగలు అరెస్ట్

**12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**పరారీలో ప్రధాని నిందితుడు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దొంగతనాలు చేసిన ద్విచక్ర వాహనాలను తక్కువ ధరకు అమ్మి, సొమ్ము చేసుకుంటున్న దొంగలను టూటౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా టూటౌన్ పోలీస్ స్టేషన్లో డీఎస్పీ హేమంత్ కుమార్, టూ టౌన్ సిఐ రెడ్డప్ప విలేకరులతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు తక్కువ ధరకు ఇప్పిస్తామని ఈ దొంగలు దొంగతనం చేసిన వాహనాలను అమ్మేవారిని తెలిపారు. ఇద్దరూ బైక్ దొంగలను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజలకు ఏ కంపెనీకి సంబంధించిన ద్విచక్ర వాహనమైన (దొంగతనం చేసిన బైకులు) మరి ఆర్డర్ చేసుకొని తక్కువ ధరకే అమ్మేవారిని తెలిపారు. తొలుత ఈ దొంగలు ఆర్డర్లు తీసుకొని, దొంగ ద్విచక్ర వాహనాలను దర్జాగా విక్రయించే వారిని తెలిపారు. ధర్మవరం పట్టణముతో పాటు హిందూపురం, అనంతపురం, తాడిమర్రి పోలీస్ స్టేషన్లలో కూడా ఈ దొంగలపై కేసులు ఉన్నాయని తెలిపారు. డి.ఎస్.పి ఆదేశాల మేరకు టూ టౌన్ సిఐ రెడ్డప్ప ప్రత్యేక బృందముతో పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. దొంగతనం చేసిన వారిలో ధర్మవరం ఇంద్రానగర్ కు చెందిన సాకే మల్లికార్జున, ముదిగుబ్బ మండలానికి చెందిన మద్దినేని నాగరాజులను గుర్తించి, విచారించగా దొంగతనమును ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. మరో ప్రధాన నిందితుడు అనంతబాబు పరారీలో ఉన్నాడని, త్వరలో అతనిని కూడా అరెస్టు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. ఈ దొంగలు ఇంకా ఎన్ని వాహనాలను చోరీ చేసినది అన్న విషయాలను మరింత విచారణ చేసి బట్టబయలు చేస్తామని తెలిపారు. వాహనదారులు కూడా వాహనాన్ని కొనుగోలు చేసేటప్పుడు పత్రాలు లేకుండా వాహనాలను అమ్మేందుకు ప్రయత్నించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. నెంబర్ ప్లేటు లేని వాహనాలు కొన్న, లేదా విక్రయించిన, ఇరువురి మీద కేసులు నమోదు చేస్తామని వారు తెలిపారు. బైకు దొంగలను అరెస్టు చేయడంలో మంచి ప్రతిభ ఘనపరిచిన టూటౌన్ సిఐ రెడ్డప్పను, ఏఎస్ఐ దోనా సింగ్ ను, పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# ప్రైవేట్ ల్యాబ్ వారికి రిజిస్ట్రేషన్‌పై అవగాహన సదస్సు

**- డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చెన్నారెడ్డి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం డివిజన్ లోని డిప్యూటీ ఆఫీసు నందు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్ ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్స్ కు రిజిస్ట్రేషన్ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెప్పడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ల్యాబ్ కు పర్మిషన్ అనేది తీసుకుంటే రిజిస్ట్రేషన్ తో మీకు గుర్తింపు వస్తుందని తెలిపారు. దానివలన మీకు మీ సేవలకు ఇబ్బంది ఉండదని తెలియజేశారు. వెరిఫికేషన్ కు వచ్చిన హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్ మాట్లాడుతూ ప్రతి ల్యాబ్ కు దానికి సంబంధించిన కోర్సు చేసిన వ్యక్తి సేవలు అందించాలని, దాని వలన నాణ్యమైన సేవలు అందుతాయి అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో డిఎంహెచ్ఓ ఆదేశాను సారము ధర్మవరంలో ప్రవేట్ హాస్పిటల్స్, ప్రైవేట్ ల్యాబ్ లను తనిఖీ చేసి వారికి పర్మిషన్ ఉన్నదా, రిజిస్ట్రేషన్ ఉన్నదా అని కూడా తెలియజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ల్యాబ్ నిర్వహిస్తున్న వారు ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని స్పష్టం చేశారు. అన్ని రకాల అనుమతులు తీసుకోవాలని, ఫైర్ స్టేషన్ నుంచి అనుమతి ఉండాలి అని తెలిపారు. బయో మెడికల్ వేస్ట్ నుంచి కూడా అనుమతి తీసుకోవాలి తెలిపారు. ఇవి వచ్చిన తర్వాతనే వారు ల్యాబ్ నిర్వహించుకోవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఏరియాలో పని చేయుచున్న మలేరియా అసిస్టెంట్లు, అలాగే కమ్యూనిటీ ఆర్గనైజర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్**



పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మూలవిరాట్ ప్రతిష్టించి 24 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చంద్రశేఖర్ శర్మ, నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మూల విరాట్ కన్యకా పరమేశ్వరి దేవి విగ్రహానికి భక్తులతో పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతర వాసవి మహిళా మండలి సభ్యులచే వాసవి పారాయణ కార్యక్రమం మహా మంగళ హారతి కార్యక్రమం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంకాలం లలితా పారాయణ కార్యక్రమం, సహస్ర దీపాలంకరణ, రథోత్సవం తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం మహా మంగళ హారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లంపల్లి సుదర్శన్ గుప్త, పిన్ను అశోక్ కుమార్, తబ్జుల్ శ్రీనివాసులు, దేవాలయ కమిటీ చైర్మన్ పిన్ను శ్రీనివాస్ ప్రసాద్, పి ఆర్ ఓ గ్రంధే శ్రీనివాసులు, గూడూరు శ్రీనివాసులు, గోవిందు, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు పొడమల రూపరాగిణి, నల్లపేట మంజు సంయుక్త, కాకుమాని కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలపర్చాలి

**-- మంత్రి సత్య కుమార్ యాదవ్**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రతి హరుగురికి చేరాలా కృషి చేయాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుల సమావేశంలో రాష్ట్ర వైద్య ఉ ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ,.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల జీవన ప్రమాణాల మెరుగుదల దిశగా అనేక సంస్కరణాత్మక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పని చేయాలని సూచించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మండల అధ్యక్షుల పాత్ర కీలకమని, ప్రజల సమస్యలను సకాలంలో గుర్తించి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలపై పూర్తి అవగాహన కల్పించడంలో పార్టీ నాయకులు వారధిగా నిలవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ తమ పరిధిలో ఎదురవుతున్న సమస్యలు, పార్టీ కార్యక్రమాల అమలు పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు, మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడమ్ బీజీ షెడ్యూల్.. ఇంటి గడపదాటి బయటకురారు !!

> ప్రాజెక్టు కార్యాలయం ముఖంచూడని సీడీపీఓ
> కార్యాలయంలోనే నిలిచిపోతున్న అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే స్టాక్
> గుడిబండ సీడీపీఓ తీరుపై అగ్రహంగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు
> ఉన్నతాధికారులు చర్యలు తీసుకోని వైనం
> కలెక్టర్ సీడీపీఓ కార్యాలయాన్ని తనిఖీ చేయాలని కోరుతున్న గుడిబండ వాసులు

**శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** మేడమ్ ఎప్పుడూ బీజీ షెడ్యూలేనంటా..ఎవరైన ఐసీడీఎస్ కార్యాలయం వచ్చి సీడీపీఓ ఎక్కడికి వెళ్లారని ప్రశ్నిస్తే..ఫీల్డ్‌లోఉన్నారని కార్యాలయ సిబ్బంది చెబుతారని, కానీ సీడీపీఓ మాత్రం ప్రాజెక్టు కార్యాలయంపరిధిలో ఏసెంటర్‌ను విజిట్ చేసినట్లు దాఖలాలే లేవని పలువురు గుడిబండ వాసులు ఆరోపణలు చేస్తున్నారు.వారాలు గడుస్తున్నా కార్యాలయం వైపు సీడీపీఓ వైపు చూడరని, ఎప్పుడో ఓరోజు కార్యాలయానికి చుట్టపు చూపుగా వచ్చి వెళ్తారని పలువురు ఆరోపిస్తున్నారు.సీడీపీఓ రహమతీయ హిందూపురంలో కాపురం ఉంటోందని, గత పదేళ్ల నుంచి హిందూపురంలోనే కాపురం ఉంటున్నట్లు తెలిసింది. సీడీపీఓ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విధులకు ఎగనామం పెట్టడంతోఉన్న ఇద్దరు సూపర్‌వైజర్లు సైతం కార్యాలయంలోనే



ఉంటూ..వారి పనులు చెక్కబెట్టుకొంటున్నారు. గుడిబండ ప్రాజెక్టు పరిధిలో 169 అంగన్వాడీ కేంద్రాలున్నాయి. కానీ సీడీపీఓ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఒక్క సెంటర్ కూడా తనిఖీ చేసిన పాపాన పోలేదు. తాను కార్యాలయంకు వెళ్లకున్నా తనను ఎవరూ ప్రశ్నించరని..తనకు తనశాఖలో ఉన్నతాధికారుల అండదండలు ఉన్నాయి..తనకేమీ భయం లేదని కిందిస్థాయి సిబ్బందితో సీడీపీఓ పేర్కొన్నట్లు తెలిపారు. సీడీపీఓ ఎప్పుడూ ఇంటి గడపదాటి బయటకురారని ఆరోపణలున్నాయి. సీడీపీఓతో ఏపని ఉన్నా కూడా సూపర్‌వైజర్లు, కార్యాలయఅధికారులు ఇంటికే వెళ్లాలి. అక్కడే మేడం సంతకాలు చేస్తారు.అంతే కాకుండా సీడీపీఓ ప్రాజెక్టు కార్యాలయానికి వచ్చిన స్టాక్ సైతం వెంటనే సెంటర్లకు పంపిణీ చేయరని, ఈ కారణంగానే స్టాక్ కార్యాలయంలోనే నిల్వ ఉంటోంది. అంతే కాకుండా ప్రాజెక్టు పరిధిలో ముడుపులు సైతం తీసుకొంటోందన్న ఆరోపణలుఉన్నాయి. శ్రీసత్యసాయి జిల్లా ఐసీడీఎస్ ఉన్నతాధికారులకు తొత్తుగా ఉంటారని, అందుకే విధులకు ఎగనామం పెడుతున్నట్లు తెలుస్తోంది.



గుడిబండ ప్రాజెక్టు కార్యాలయం జిల్లా కేంద్రానికి మారుమూలగా ఉండడం, జిల్లా అధికారినే తనకు అనుకూలంగా ఉన్నారని సీడీపీఓ రహమతీయ ఇష్టారీతిన వ్యవహరిస్తోందని అంగన్వాడీ కార్యకర్తలు సైతం వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ గుడిబండ సీడీపీఓ ప్రాజెక్టు కార్యాలయంను తనిఖీ చేస్తే సీడీపీఓ విధులకు ఎగనామంతో పాటు మరిన్ని విషయాలు వెలుగు చూస్తాయని గుడిబండ వాసులు పేర్కొంటున్నారు.

## గ్రామస్థాయిలో వైసీపీని బలోపేతం చేద్దాం



**ఎన్ పికుంట, మేజర్ న్యూస్ :** వైఎస్సార్సీపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని వైఎస్సార్సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని టీఎన్ పల్లి గ్రామంలో ఆ పార్టీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి ఆధ్వర్యం లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయి కమిటీల నియామకాలపై స్థానిక నాయకులతో చర్చించారు. పార్టీ కోసం కష్టపడే వ్యక్తి త్వం ఉన్న వారిని గుర్తించి కమిటీలో స్థానం కల్పించాలని, వారికి పదవులు ఇవ్వడం ద్వారా గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తారన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్య మంత్రి చూసుకోవడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు కృషి చేయాలన్నారు. అనంతరం నాయకులు కార్యకర్తలతో కలిసి టీఎన్ పల్లి జగన్ యువసేన జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి ఎంపీటీసీ తిమ్మారెడ్డి, దుద్దుకుంట వెంకటరెడ్డి, వెంకటరామిరెడ్డి, అంజన్ రెడ్డి, పుల్లారెడ్డి, తిరుమల నాయుడు, మాధవరెడ్డి, విశ్వనాథ, మౌల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హేంజేరు సిద్దేశ్వరుని హుండీ ఆదాయం 2,41,840/-



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హేమావతి గ్రామం పురాతన ప్రసిద్ధిగాంచిన హేమావతి శ్రీ హేంజెరు సిద్దేశ్వర స్వామి హుండీ లెక్కింపు శుక్రవారం దేవాలయ ఈవో నరసింహారాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ నేతృత్వంలో నిర్వహించారు. హుండీ లెక్కింపులో 2,41,840/- రూపాయలు హుండీ లెక్కింపు ద్వారా ఆదాయం వచ్చినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్ కే వలీ భాష, సర్పంచ్ తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ కుమారస్వామి, రామచంద్రప్ప, మాజీ టెంపుల్ చైర్మన్ నాగరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు రత్నమ్మ సన్నరంగప్ప, జనసేన యువనాయకుడు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుడు నాగరాజు, గ్రామస్తులు సిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఇండి గ్రిడ్ కంపెనీ వారిచే ప్రాంగణ నియామక ప్రక్రియ

### ముగ్గురికి నియామక పత్రాలు అందజేత

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని పులివెందుల రోడ్డులో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఇండిగ్రిడ్ కంపెనీ వారిచే ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. రాత పరీక్ష, మౌఖిక పరీక్షలు నిర్వహించి కళాశాల నుండి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసినట్లు కంపెనీ యాజమాన్యం కళాశాల ప్రిన్సిపాల్ పి భాస్కర్ కి తెలియ జేశారు. ఈ కంపెనీ నంబులపూలకుంట దగ్గర వెలిగల్లుగ్రామంలో సౌర పలకల ద్వారా 100 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు. ఈ ప్రక్రియలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 14 మంది రాత పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 9 మంది మౌఖిక పరీక్షకు ఎంపి కయ్యారని వారిలో ముగ్గురు విద్యార్థులు కంపెనీ ఎంపిక చేసుకున్నారు. వార్షిక వేతనం మూడు లక్షలు అని కంపెనీ యాజమాన్యం తెలియచేశారు. దీనికి కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ పి .భాస్కర్, అధ్యా పక సిబ్బంది ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.






## జాతీయ స్థాయి కూడో పోటీలకు కదిరి నారాయణ స్కూల్ విద్యార్థి షాజాద్ ఎంపిక

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** విశాఖపట్నంలో డిఎస్ఏ ఇండోర్ స్టేడియంలో జనవరి 31 ఫిబ్రవరి 1 వరకు నిర్వహించిన కుడో మిక్సింగ్ మార్షల్ ఆర్ట్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో కదిరి నారాయణ స్కూల్ విద్యార్థి షాజాద్ (42-45) కేజీల కేటగిరీలో కుమ్మితే( ఫైట్) పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి పూనాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థి షాజాద్ కి నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ సర్ఫ్ రాజ్ ఖాన్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ వేయడం జరిగింది. ప్రిన్సిపాల్ సర్ఫ్రాజ్ ఖాన్ మాట్లాడుతూ విద్యా ర్థులు మార్షల్ ఆర్ట్స్లో విజయం సాధించాలంటే క్రమశిక్షణగా ఉంటూ కఠోర సాధన చేస్తే తప్ప విజయాలు సాధించలేరని తెలిపారు. అలాగే క్రమ శిక్షణతో కూడిన శిక్షణ ఇచ్చిన మాస్టర్ అక్బర్ అలీని అభినందించారు. పిడి హరి జాతీయ స్థాయికి ఎంపికైన షాజాద్ కు అభినందనలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ అకాడమీ డీన్ విష్ణు, ఏవో జక్రియ, విద్యార్థి తల్లిదండ్రులు ముస్తఫా, వలి పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా 22 వ వార్షికోత్సవం

### 10 పట్టు చీరలు అందించిన పామిశెట్టి శేఖర్



**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని శ్రీ బాలాజీ నగర్ లోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ 22 వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు లకు ముదిరెడ్డి పల్లి కి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పామిశెట్టి శేఖర్ 10 పట్టు చీరలను భక్తి శ్రద్ధ లతో అందజేశారు. ఆయన భక్తి మార్గంలోనే ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించి, భక్తుల మధ్య మరింత ఆకట్టుకున్నారు.సాంప్రదాయానుగుణంగా పామిశెట్టి శేఖర్ ప్రతి సంవత్సరం ఈ ఆలయ వార్షికోత్సవ రోజున అమ్మవార్లకు పట్టు చీరలు సమర్పించడం ఆయన ఆచారంగా పాటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు శేఖర్‌కు ప్రత్యేకంగా అభినందాలు తెలిపారు.



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ఏపీయూడబ్ల్యూజే కీలక పాత్ర పోషిస్తుంది

### మార్చిలో జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు డైరీ ఆవిష్కరణలో మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** ఏపీయూడబ్ల్యూజే రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా వ్యాపించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందు ఉండడం ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం నందు ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా (ఏపీ ఈ ఎం జె ఏ) విభాగం 2026 డైరీలను మంత్రి సత్య కుమార్ యాదవ్ అటహాసంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలోని అవినీతిని వ్యక్తులను మంచి మార్గం వైపు నడిపించడంలో పాత్రికేయుల పాత్ర అమోఘం అన్నారు. అంతేకాకుండా 12000 మందికి పైగా సభ్యత్వాలు ఉన్న ఏకైక అతిపెద్ద యూనియన్ అన్నారు. సమస్యల పరిష్కారంలో రాష్ట్ర జాతీయ నాయకత్వం పనిచేస్తుండడం వల్లనే యూనియన్ బలోపేతమైందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. జిల్లాలోని జర్నలిస్టులందరికీ మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మార్చి నెలలో నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నామని జర్నలిస్టుల కుటుంబ సభ్యులందరూ ఈ మెగా హెల్త్ క్యాంపులో పాల్గొని అన్ని పరీక్షలు



నిర్వహించుకోవచ్చు అన్నారు. ఇందుకోసం బెంగళూరు నుంచి పేరుపొందిన డాక్టర్లను సైతం పిలిపిస్తున్నామన్నారు. అవకాశాన్ని జర్నలిస్టు సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే, ఏపీఈఎంజెఏ నాయకులు పీఎం ప్రసాద్, జీవి నారాయణ, ధర్మవరం డివిజన్ అధ్యక్షులు జానపాటి మోహన్, కే గురు ప్రసాద్ (గోల్డ్ ప్రసాద్), రమేష్ నాయుడు, పామాల నాగేంద్ర, పసుపులేటి కళ్యాణ్, సంపత్ కుమారి (అమ్ములు) తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కుత్తుకలపై ఉంచిన 22ఏ కత్తిని తొలగిస్తాం

-మంత్రి సత్య కుమార్ యాదవ్





**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గత వైకాపా పాలకులు తమ స్వార్థం, స్వలాభం కోసం రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములు నిషేధిత 22ఏ జాబితాలో చేర్చడం వలన వేలాది కుటుంబాలు దుర్భర జీవనం కొనసాగిస్తూ ఇబ్బందులకు గురికావడం జరిగిందని, ప్రజా, రైతాంగ సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం 22ఏ నిషేధ జాబితా నుంచి భూములు తొలగించడానికి చర్యలు చేపట్టిందని రాష్ట్ర విద్యా వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గుంజేపల్లె పొలం పరిధిలోని 907, 908 సర్వే నెంబర్ల పరిధి లోని 13.59 ఎకరాలు భూమిని 22 ఎ నిషేధిత జాబితా నుండి తొలగిస్తూ ప్రొసీడింగ్స్ అందజేసే కార్యక్రమానికి మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ గుంజేపల్లె పొలం పరిధిలోని మండల కేంద్రంలో ఐదు సర్వే నెంబర్ల పరిధిలోని భూములు నిషేధిత జాబితాలో నమోదు కావడం జరిగిందని, అందులో 907, 98 సర్వేనెంబర్ లోని భూములను అధికారులు క్షేత్రస్థా యిలో పరిశీలించి అందులోని 13 ఎకరాల 59 సెంట్లు భూమి నిషేధిత జాబితా నుంచి తొలగించి, నిరభ్యంతర జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. గ్రామాలు, రైతాంగ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, తాగు తాగునీరు, విద్యుత్తు, రహదారుల ఏర్పా టుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని విద్యుత్ వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి చర్యలు చేపట్టా మని మండల పరిధి లో ఏడు విద్యుత్ ఫీడర్ల ఉండగా రెండు విద్యుత్ పీడలను ఆధునీకరణ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి జల జీవన్ పథకం ద్వారా శుద్ధినీటి అందించడానికి, స్థానిక పిహెచ్సి నిర్మాణం పూర్తి చేయడానికి, గ్రామాలలోని రహదారుల ఏర్పాటు మరమ్మత్తుల కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. హంద్రీనీవా పథకం ద్వారా మండలంలోని 18 చెరువు లకు సాగునీరు అందించడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తనపై విశ్వాసం ఉంచి శాసనసభ్యునిగా ఎన్నుకున్న నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కృతజ్ఞతగా సేవలందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఆర్డీవో మహేష్, ఎంపీపీ ఆది నారాయణ యాదవ్, హరీష్ బాబు, మండల టిడిపి కన్వీనర్ కరణం ప్రభాకర్, రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమలప్రకాష్, బిజెపి మండల కన్వీనర్ అంజన్ రెడ్డి,సీనియర్ నాయకులు రామకృష్ణ, జనసేన మండల కార్యదర్శి జయచంద్ర, ఓబిరెడ్డి, గంగాధర్ రెడ్డి, నాగేంద్ర, రాళ్ల అనంతపురం గోపాల్ రెడ్డి , చినగాని నరసింహ యాదవ్. పలు గ్రామాలనుండి తరలివచ్చిన కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి..

-జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్** శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల కోసం ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13, 14, 15వ తేదీలలో గుత్తి మండలం సేవాగఢ్ లో నిర్వహించే శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను సజావుగా నిర్వహించాలన్నారు. వేడుకల కోసం పోలీస్ వారు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు, ట్రాఫిక్, బ్యారికేడ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్టీసీ నుంచి బస్సులు ఏర్పాటు చేయాలని, గుత్తి – గుంతకల్లు మధ్యలో సేవాగఢ్ వద్ద స్టాపింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు బస్సులను కేటాయించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సేవాలాల్ కు వెళ్లే రోడ్ లో జంగిల్ క్లియరెన్స్ చేయాలని, గుంతలు పూడ్చాలని, పార్కింగ్ ప్రాంతాలను శుభ్రం చేయాలని, అవసరమైనచోట బ్యారికేడింగ్ చేయాలని, శానిటేషన్ జాగ్రత్తగా చేపట్టాలన్నారు. ఎస్పిడిసిఎల్ ఆధ్వర్యంలో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, ఆర్డబ్ల్యుఎస్ శాఖ నుంచి తాగునీటిని అందుబాటులో ఉంచాలని, టాయ్ లెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ పాటిస్తూ స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ నుంచి మూడు రోజులపాటు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, 104, 108 వాహనాలను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులతో డిటిడబ్ల్యుఓ సమన్వయం చేసుకోవాలని, జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు...

## జిల్లా పోలీస్ క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి!!

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్** అనంతపురం జిల్లాలో జిల్లా పోలీస్ క్రీడా పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపటి నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడా పోటీల్లో పాల్గొనే పోలీస్ సిబ్బందికి అవసరమైన క్రీడా దుస్తులను సిద్ధం చేశారు. సబ్ డివిజన్ వారీగా పోటీల్లో పాల్గొనే ఆటగాళ్లకు ప్రత్యేక దుస్తుల విధానాన్ని నిర్ణయించి, దానికి అనుగుణంగా టీ షర్టులు, లోయర్లు, క్యాప్‌లను తయారు చేయించారు. ఈ క్రీడా దుస్తులను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సంబంధిత సబ్ డివిజన్ల జట్టు నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు జట్టు భావన, క్రమశిక్షణ, పరస్పర సమన్వయాన్ని పెంచుతాయని తెలిపారు. పోలీస్ సిబ్బంది క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, పలువురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఉప పరిశీలకులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటల సాగుకు అన్ని రకాల ప్రోత్సాహం

ఆయిల్ ఫామ్ సాగుతో రైతుకు మేలైన దిగుబడి



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి అందించే ఆయిల్ ఫామ్ తోటల సాగు వైపు రైతులు తమ దృష్టి సారించాలని, సాగుకు ప్రభుత్వం తరపున అన్ని రకాల ప్రోత్సాహం అందుబాటులో ఉంటుందని ఉద్యాన శాఖ ఏడి హెచ్ దేవానంద్, ఆయిల్ ఫామ్ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్ తెలిపారు. మండల పరిధిలోని రాగులపాడులో గ్రామ రైతు కృష్ణమూర్తి తన సొంత పొలంలో సాగు చేసిన ఆయిల్ ఫామ్ మొక్కలను ఉద్యాన శాఖ ఏడి హెచ్ దేవానంద్, ఉద్యాన అధికారిని యామిని ఆయిల్ ఫామ్ ప్రతినిధులతో కలిసి శు క్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ ఏడి హెచ్. దేవానంద్ ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. సాగుకు అనుకూలమైన అన్ని రకాల నేలల్లో ఆయిల్ ఫామ్ తోటలు పెంపకానికి అవకాశం ఉందని తెలిపారు. భారతీయ ఆయిల్ ఫామ్ పరిశోధన సంస్థ వారి సాంకేతిక సహకారంతో వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసే రైతులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాల కల్పనకు తోడ్పాటు అందిస్తుందని రైతులకు భరోసా కల్పించారు. ఎకరాకు 50మొక్కలు సాగు చేయాలని, మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నీరు నిలవని లోతైన వండ్రు నేలలు, అధిక సేంద్రీయ పదార్థం కలిగి నీరు తేలికగా ఇంకిపోయే గుణం కలిగిన నేలలు ఆయిల్ ఫామ్ తోటల సాగుకు అనుకూలమని చెప్పారు. పంట అధిక దిగుబడికి సమృద్ధిగా నీరు అవసరమని, వేసవికాలంలో కూడా సాగు నీరు పుష్కలంగా అందించే బోరు బావుల కింద ఆయిల్ ఫామ్ మొక్కలు సాగు చేయడం మేలన్నారు. పంట సాగుచేసిన మూడు సంవత్సరాల వరకు అదనపు ఆదాయం కోసం పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, పసుపు, నువ్వులు, జామ, అరటి, శనగ, కంది, మిరప, పొగాకు, మినుము, పెసర, కూరగాయలు అంతర పంట వేసుకునే వెసులుబాటు ఉన్నట్లు సూచించారు. రాగులపాడు గ్రామంలో 60 ఎకరాల్లో రైతులు ఆయిల్ ఫాం సాగు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం నుంచి రైతుకు ఒక హెక్టర్ కు రూ.5,250లు సబ్సిడీ చొప్పున మొక్కల నిర్వహణకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. రైతుకు నాలుగేళ్ల పాటు వరుసగా ఇలాంటి ప్రోత్సాహం అందిస్తున్నట్లు వివరించారు. అంతర పంట సాగులో భాగంగా రైతుకు అదనంగా హెక్టర్ కు మరో రూ.5,250లు అదనపు అదనపు ప్రోత్సాహం కూడా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ నాలుగేళ్ల పాటు కొనసాగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి మరింత మంది రైతులు ముందుకు రావాలని ఉద్యాన శాఖ ఏడి హెచ్. దేవానంద్ పిలుపునిచ్చారు. వ్యాల్యూ ఆయిల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్ మాట్లాడుతూ పామ్ ఆయిల్ సాగు చాలా సులభ లాభదాయకమని, మార్కెటింగ్ బాధ్యత పూర్తిగా కంపెనీ చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం ఎంపీఈఓ. సుజాత, వాల్యూ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు దివాకర్, ప్రసన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## గ్రామస్తుల సహకారంతో సోలార్ కెమెరాలు ఏర్పాటు



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలంలోని తురక లా పట్నం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో 7 సోలార్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్సై వీరాంజనేయులు తెలిపారు. తురకలాపట్నం గ్రామంలో గత కొద్దిరోజుల నుండి దొంగతనాలు జరుగుతుండడంతో పోలీస్ అధికారుల సూచనలు మేరకు గ్రామస్తులందరూ కలిసిరూ. 1,05,000లతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

# ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు వచ్చేలా చొరవ చూపండి

**మంత్రి సత్య కుమార్ ని కోరిన ఏపీజిఇఎ**

ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు ఒక స్పష్టమైన రోడ్డు మ్యాప్ విడుదల చేసేలా అసెంబ్లీలో తమ వంతు కృషి చేయాలని వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ నీ ఏపీజిఇఏ సంఘం నాయకులు కోరారు. వచ్చే 2026-2027 బడ్జెట్ బకాయిలు చెల్లింపునకు తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలని, ఉద్యోగులకు బకాయిలు నగదు రూపంలో వెంటనే చెల్లింపులు చేయలేని పక్షంలో-ఇండ్ల స్థలాలు కేటాయించడం తదితర ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని నాయకులు వినతిపత్రంలో కోరారు. విశ్రాంతి న్యాయమూర్తి నేతృత్వంలో త్రిసభ్య వేతన సవరణ కమీషన్ ఏర్పాటు చేసి తక్షణమే మధ్యంతర భృతి ప్రకటించాలని, వేతన సవరణ మరియు మధ్యంతర భృతి కోసం 2026-2027 బడ్జెట్లో కేటాయింపులు ప్రతిపాదించాలని, సిపిఎస్ స్థానంలో పదవీ విరమణ అనంతరం ఉద్యోగి అతని కుటుంబానికి సామాజిక భద్రత కలిగేలా ఆమోదయోగ్యమైన పెన్షన్ పథకాన్ని రూపొందించాలని, ఈ మేరకు ప్రస్తుత బడ్జెట్లో ప్రవేశపెట్టాలని వారి విన్నవించారు. ఈ నెలలో రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో మీ నియోజకవర్గంలో ప్రజలలో భాగమైన మా ఉద్యోగుల అంశాలను శాసనసభ/ శాసనమండలి లలో మా ప్రతినిధిగా మీరు గట్టిగా ప్రభుత్వాన్ని



కోరాలని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా చూడాలని విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని, ముఖ్యమంత్రి దృష్టికి మీ సమస్యలు తీసుకెళ్లి న్యాయం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జిల్లా ఇన్చార్జ్ వినయ్ మోహన్ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు విబి భాస్కర్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు యాదవ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ లోకేశ్వర్ రెడ్డి ధర్మవరం అధ్యక్షులు సాయి ప్రకాష్ తాలూకా సెక్రెటరీ ఓబులేష్ మహిళా విభాగం స్టేట్ జాయింట్ సెక్రెటరీ శ్రీమతి శ్యామలమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి రజిత, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా సంతో రవిదాస్ జయంతి వేడుకలు



తాడిమర్రి మేజర్ న్యూస్ :- భారతీయ జనతా పార్టీ ఆఫీస్‌లో శుక్రవారం సంతో రవిదాస్ గారి జయంతి వేడుకలు వైభవంగా జరగడం జరిగింది. ఈ సందర్భంగా దళిత మోర్చా నాయకులు రామాంజనేయులు గంగయ్య ఆధ్వర్యంలో సంతో రవిదాస్ గారి ఆధ్యాత్మిక వారసత్వాన్ని గౌరవించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, మరియు సీనియర్ నేతలు ప్రత్యేకంగా పాల్గొన్నారు. మండల సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు అనుగుత్తి రమణ, ప్రధాన కార్యదర్శి ఆనంద్, కొంక నాగార్జున, చంద్రబాబు నాయుడు, వెంకట్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, పెద్దన్న నారాయణస్వామి, సంటయ్య, రామాంజనేయులు, బిల్లే చంద్ర, మేకలపల్లి నారాయణస్వామి, రవీంద్ర సూరి, దాడితోటి నారాయణస్వామి, గంగరాజు, పెద్దకోట్ల రమణ, వీర రాఘవ, తేజ కాటమయ్య, గంగాధర మొదలైన ప్రముఖ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని దళిత వర్గాల అభ్యున్నతికి నిబద్ధత ప్రదర్శించారు. ఈ వేడుకలలో దళిత మోర్చా నాయకులు సమాజంలో రవిదాస్ గారి పాత్రను, ఆయన ఆధ్యాత్మిక సందేశాన్ని ప్రజలకు తెలియజేస్తూ దళితుల సంక్షేమం కోసం బిజెపి తన కృషిని కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది, బిజెపి కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకొనటానికి తీవ్రమైన శ్రమను పెట్టారు. ప్రస్తుతం ఈ వేడుకలకు పెద్ద స్థాయి స్పందన లభించడంతో, భవిష్యత్తులో సమాజ సేవా కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉంది.

# టింబక్టు కలెక్టివ్ సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న చెలిమి కార్యక్రమం

**వేప నూనె వల్ల వ్యవసాయం ఎంతో అభివృద్ధి చెందుతుంది..**
**ఎకాలజీ ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్**

**రామగిరి మేజర్ న్యూస్:** వేప నూనె వల్ల వ్యవసాయం ఎంతో అభివృద్ధి చెందుతుంది అని టింబక్టు కలెక్టివ్ సంస్థ ఎకాలజీ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ లో భాగంగా శుక్రవారం రామగిరి మండల కేంద్రంలో వేప చెక్క మరియు వేప నూనె పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రామగిరి మండలంలోని రామగిరి, పోలేపల్లి , దుబ్బార్లపల్లి, శేషం పల్లి గ్రామాలకు చెందిన మొత్తం 100 మంది రైతులకు ఒక్కొక్కరికి 80 కిలోల చొప్పున మొత్తం 8 టన్నుల వేప చెక్కతో పాటు 1 టన్ను వేప నూనెను పంపిణీ చేశారు. ఈ పంపిణీ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు చేపట్టబడింది. ఈ సందర్భంగా టింబక్టు కలెక్టివ్ సంస్థ ఎకాలజీ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, రసాయన ఎరువులు మరియు పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూమి సారం తగ్గిపోతూ ప్రకృతి తీవ్రంగా నష్టపోతోందని తెలిపారు. అలాగే



పురుగులు, తెగుళ్ల ప్రభావం పెరగడంతో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాకుండా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అందుకే రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు ముందుకు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చెలిమి రవి, కల్పవల్లి సీఈఓ చిరంజీవి, ఫార్మింగ్ కోఆర్డినేటర్ సన్నప్పయ్య, ధరణి సొసైటీ అధ్యక్షురాలు సుజాతమ్మ , ముత్యాలయ్య ,శెట్టిపల్లెప్ప, సీఆర్పీలు అయిన వెంకట రెడ్డి,వెన్నెల, వసుంధర , రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యాంజలి పథకం..

**మండల విద్యాశాఖ అధికారులు**
**మండల పాఠశాల ప్రధానోపాధ్యాయులు,**
**విద్యా కమిటీ చైర్మన్ లు అందరూ హాజరు కావాలి...**





రామగిరి మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉద్దేశించిన పథకమే విద్యాంజలి పథకం అని రామగిరి మండలం విద్యాశాఖ అధికారులు, ప్రకాష్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాంజలి పథకం పైన అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి, పూర్వ విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు విరమణ పొందిన ఉద్యోగులు మరియు దాతలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా పాఠశాలలు ఉండాలని, అలాగే నైపుణ్యం కలిగిన వ్యక్తులు పాఠశాలల్లో పిల్లలకు బోధించడం, క్రీడలు, యోగ లేదా వృత్తి విద్య కోసం శిక్షణ ఇవ్వడం నచ్చిన పాఠశాలల్లో ఎంచుకొని నేరుగా సహాయం చేయొచ్చు ఇటువంటి విషయాలపట్ల అవగాహన కల్పించడం జరుగుతుంది. మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సుకు తప్పకుండా మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల కమిటీ చైర్మన్ లు తప్పక పాల్గొనాలని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.

# మోహన్ బాబు యూనివర్సిటీ పై విద్యార్థి సంఘాల నిరసన




హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని నంది సర్కిల్లో పిడిఎస్యు, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నాయకులు శుక్రవారం మోహన్ బాబు యూనివర్సిటీ లో జరిగిన సంఘటనకు నిరసనగా ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి యూనివర్సిటీ అక్రమ ఫీజు దోపిడీ (26.17 కోట్లు అధిక వసూలు), విద్యార్థుల కు వేధింపులు, సర్టిఫికెట్ల ఆటంకం చేస్తోందని వారు ఆరోపించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 15 లక్షల ఫైన్ విధించినా మార్పు లేదు అన్నారు. ధర్నా సమయంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్, వినోద్ ల పై యూనివర్సిటీ బౌన్సర్లు దాడి చేసి కిడ్నాప్ ప్రయత్నం చేశారని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు బాబావలి, ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షుడు భరత్ చంద్ర తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై మోహన్ బాబు ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, హోంశాఖ మంత్రి అనిత మోహన్ బాబు యూనివర్సిటీ పై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు అనుదీప్, నందీష్, రాజు, జగదీష్ మొదలైనవారు పాల్గొన్నారు.

# సమాచార కమిషన్ చైర్మన్‌ను కలిసిన గోనుగుంట్ల భూషణ్



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** రాష్ట్ర సమాచార కమిషన్ చైర్మన్ గాజుల ఆదెన్న ని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం విజయవాడలోని సమాచార కమిషన్ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గాజుల ఆదెన్న ని కలిసిన భూషణ్, ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని స్థానిక సంస్థల బలోపేతం మరియు సమాచార హక్కు చట్టం అమలు తీరుపై వారు కొద్దిసేపు చర్చించారు. గ్రామ పంచాయతీల పరిధిలో పారదర్శకతను పెంపొందించడంలో సమాచార కమిషన్ పాత్ర కీలకమని ఈ సందర్భంగా భూషణ్ పేర్కొన్నారు

# మర్తాడులో చిని ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలి

**- పల్లాశ్రీనివాసులు రావును కలిసి వినతిపత్రం అందజేసిన ఆవుల కృష్ణయ్య**



**గార్లదిన్నె మేజర్ న్యూస్**విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు రావును అనంతపురం జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ.. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా మర్తాడు గ్రామంలో చినీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ హామీని అమలు చేస్తూ తక్షణమే యూనిట్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మర్తాడు గ్రామంలో ఉన్న మూడు చెరువులకు హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని నింపి, గ్రామంలో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# శేషంపల్లిలో ఆధ్యాత్మిక శోభ..

**శ్రీశైల క్షేత్రానికి బయలుదేరిన శివస్వాముల పాదయాత్ర..**



రామగిరి మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శేషంపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన పలువురు శివ భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఇరుముడి ధరించి, శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనం కోసం పాదయాత్రగా బయలుదేరారు. యాత్ర ప్రారంభానికి ముందు స్థానిక శివాలయంలో భక్తులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శివ నామస్మరణతో గ్రామం మారుమోగింది. గురుస్వాముల పర్యవేక్షణలో భక్తులు ఇరుముడి కట్టుకొని, “ఓం నమః శివాయ” అంటూ యాత్రను ప్రారంభించారు. పాదయాత్రగా బయలుదేరిన భక్తులకు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఘనంగా వీడ్కోలు పలికారు. శివ భక్తుల సౌకర్యార్థం మార్గమధ్యంలో పలు చోట్ల స్వచ్ఛంద సంస్థలు అల్పాహారం, మంచినీటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. భక్తి భావంతో సాగుతున్న ఈ పాదయాత్రలో యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు

# బీసీ వెల్ఫేర్ లో అవినీతి తిమిం గలాలు .. పి ఎస్ ఎఫ్ ఐ, ఎన్ ఎస్ యు ఐ

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** కదిరి బీసీ వెల్ఫేర్ డివిజన్ పరిధిలో ఇంకా చాలా అవినీతి తిమింగలాలు ఉన్నాయని, వారి పైనకూడా విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించాలని పి ఎస్ ఎఫ్ ఐ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు డిమాండ్ చేశారు. నాయకులు అరుణ్ కుమార్, ఉపేంద్రలు మాట్లాడుతూ బీసీ వెల్ఫేర్ అధికారి గుర్రం బాలాజీ గురువారం 15000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయినట్లు తెలిపారు. రెండు నెలల క్రితం కదిరి డివిజన్లో బిజీ వెల్ఫేర్ హాస్టల్ లో అవినీతి జరుగుతుందని , విద్యార్థులనోరు కొట్టి లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తే తమపై విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ కేసులు పెట్టించడం జరిగిందన్నారు. కొంతమంది వార్డెన్ లు విద్యార్థుల నోరు కొట్టి కోట్లది రూపాయలు ఆస్తులు సంపాదించారని,విజిలెన్స్ డిపార్ట్మెంట్ అధికారులు విచారణ జరిపి విరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నేటి నుంచి అన్నిప్రభుత్వ బీసీ హాస్టల్ తిరిగి సమస్యలను తెలుసుకుని జిల్లా యంత్రాంగానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలు, వెంకటేష్, ఉదయ్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

## కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బి. రాంప్రసాద్ నాయక్



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** ఈనెల 13,14,15వ తేదీల్లో గుత్తి మండలంలోని సేవాగడ్ నిరూహించే సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలకు రాష్ట్రంలో ఉన్నబంజారాలు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కదిరి డివిజన్ ఎస్సీఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయక్ కోరారు. గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలను, ఆత్మగౌరవాన్ని కాపాడుకొని అందులో భాగంగా సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో కృషి చేయాలని, సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. కదిరి ప్రాంతంలో బంజారా ఆరాధ్య దేవుడు శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని కాబట్టి ఉత్సవాలకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విబిజి.. రామ్.. జీ చట్టం రద్దు చేసి పాత ఉపాధి హామీ చట్టం కొనసాగించాలి

## 9న ఏపీవో కార్యాలయాల ముందు ధర్నా

**ఎన్ పికుంట, మేజర్ న్యూస్ :** ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం కలిగించే విబిజి రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేసి, పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన మండలాల్లోని ఏపీవో కార్యాలయాల ముందు నిర్వహించే ధర్నాలను ఉపాధి కూలీలు, పేదలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉప కార్యదర్శి రమణ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో



కరపత్రాలు పంపిణీ చేసి, విబిజి రాంజీ చట్టం అమల్లోకి వస్తే గ్రామీణ కూలీలకు కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. గ్రామీణ భార తంలో కష్టజీవుల జీవనాధారంగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం క్రమంగా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.కొత్త చట్టం ప్రకారం కేంద్రం నోటిపై చేసిన ప్రాంతాల్లో మాత్రమే పని కల్పిస్తారని, నిధుల కేటాయింపులపై పూర్తి నియంత్రణ కేంద్రానిదేనని విమర్శించారు. పాత చట్టంలో 90 శాతం నిధులను కేంద్రం భరించేదని, కొత్త చట్టంలో అది 60 శాతానికి తగ్గింది. మిగిలిన 40 శాతం భారం రాష్ట్రాలపై పడుతుందని పేర్కొన్నారు. ఇది వ్యవసాయ కార్మికులు, కూలీలకు తీవ్ర నష్టం చేస్తుందన్నారు. ఉపాధి హామీలో పని చేసే క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు ఆపాలని, రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి వ్యవసాయ కార్మిక సంఘాల ప్రతినిధులు అందులో చేర్చాలని రమణ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి రాజారెడ్డి, ఉప కార్యదర్శి లాలు సాబ్, గంగులప్ప తదితరులు పాల్గొ న్నారు.

# రావులచెరువులో రేపు నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

## ముఖ్య అతిథులుగా విచ్చేయనున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ధర్మవరం నియోజకవర్గం లోని ధర్మవరం రూరల్ మండల పరిధిలో"మీ భూమి – మీ హక్కు" కార్యక్రమం వేగంగా సాగుతోంది. ఇందులో భాగంగా శనివారం ఉదయం 10:00 గంటలకు రావులచెరువు గ్రామంలో నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ పరిటాల శ్రీరామ్, జనసేన నేత చిలకం మధుసూదన్ రెడ్డి హాజరుకానున్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు అర్హులైన ప్రతి రైతుకు వారి భూమిపై పూర్తి హక్కులు కల్పిస్తూ కొత్త పాసు పుస్తకాలను అందజేయనున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గం క్లస్టర్ ఇన్చార్జ్ మహేష్ చౌదరి మాట్లాడుతూ.. ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో టీడీపీ పార్టీ శ్రేణులు, మండల మరియు గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు అందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మన్న ప్రధాన కార్యదర్శి విజయ్ సారథి, భాస్కర్ చౌదరి, తలారి వెంకటలక్ష్మి,విజయ్ చౌదరి,అమర సుధాకర్, పోతుకుంట రవి, మల్లెనిపల్లి చంద్ర, గొట్లూరు చిరంజీవి గడ్డం సంజీవ రాయుడు, భాస్కర్ రెడ్డి , నారా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో నెలకొన్ననీటిఎద్దడి

## మరమ్మత్తు గురైన బోరు మోటారుచు అవస్థలు పడుతున్న విద్యార్థులు





**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని నిజాంవలి కాలనీలో ఉన్న మున్సిపల్ ఉర్దూ ప్రైమరీ పాఠశాల నందు నేటి సమస్య నెలకొంది. పాఠశాలలో ఉన్న బోరు మరమ్మతుకు నోచుకోవడంతో విద్యార్థులకు నీటి కష్టాలు మొదలయ్యాయి. నీటి సమస్య ఏర్పడి నెలలు కావస్తున్నా పరిష్కారానికి మాత్రం నోచుకోలేదు. దీంతో విద్యార్థులు మరుగు దొడ్లు వెళ్లాలన్న తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పాఠశాలలో ప్రస్తుతం 100 మంది దాకా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఎలాగో పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. నీటి సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం తోనే కొన్ని నెలలుగా నీటి సమస్య ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్, అధికారులు స్పందించి బోరు మోటారుకు మరమ్మతులు చేసి నీటి సమస్య తీర్చాలని విద్యార్థులకు కోరుతున్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలో ఉచిత ప్రవేశానికి ఆర్టిఈ చట్టం ద్వారా పేద వెనుకబడిన వర్గాల పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని, అందులో భాగంగా 2026- -27 సంవత్సరానికి గాను ఒకటో తరగతిలో ప్రవేశానికి షెడ్యూల్ విడుదల చేయడం జరిగింది. ఈ నెల 6 నుంచి 16వ తేదీ లోపు పోర్టల్ లో స్కూల్ డేటాను అప్డేట్ చేస్తారని, ఫిబ్రవరి 20వ తేదీ నుంచి మార్చి 10 వరకు విద్యార్థులు నమోదు కార్యక్రమం ఉంటుందని మండల విద్యాశాఖ అధికారులు వేమ నారాయణ, సురేష్ బాబు లు తెలిపారు. మార్చి 25 తేదీ నుంచి మొదట విడత లక్కీ లాటరీ ద్వారా విద్యార్థులకు సీట్లు కేటాయిస్తారని తెలిపారు.

# జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జాతీయ కన్వీనర్‌గా

## బాసినేని వెంగమేష్ చౌదరి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జాతీయ కన్వీనర్ గా ముదిగుబ్బ మండల కేంద్రానికి చెందిన బాసినేని వెంగమేష్ చౌదరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శుక్రవారం ఆయన పాత్రికేయులకు తెలిపారు. గతంలో జాతీయ మానవ హక్కుల దక్షిణ భారత రాష్ట్రాల గౌరవాధ్యక్షుడిగా ఉన్న వెంగమేష్ చౌదరి చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తించి నేషనల్ ఛైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్, నేషనల్ జనరల్ సెక్రటరీ స్వప్న పాలక లు జాతీయ కన్వీనర్ గా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాసినేని వెంగమేష్ చౌదరి మాట్లాడుతూ నా మీద మరింత బాధ్యతను పెంచి నాకు జాతీయ కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగిందని, పేదలకు హక్కుల విషయంలో అన్యాయం జరిగితే తన దృష్టికి తీసుకురావలన్నారు.

# భూ సమస్య పరిష్కరించండి

## ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చినా మండల అధికారులు పట్టించుకోలేదంటూ భార్య భర్తల ఆవేదన

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ పంచాయతీలోని అప్పయ్య గారిపల్లి గ్రామానికి చెందిన భయముత్తుక నరేందర్, భార్య అనిత శుక్రవారం నల్లమాడ లో విలేకరుల సమావేశంలో తమ గోడును విన్నవించారు.నరేంద్ర తాత కుళ్లాయప్ప, తండ్రి రామప్ప సంబంధించిన ఆస్తిని ఏడో తేదీ 2002 సంవత్సరం 282 సర్వేనెంబర్ నందు 29 ఎకరాల 81 సెంట్లుపైకి ఒక ఎకరా విక్రయించడం జరిగిందన్నారు. ఆ భూమి నందు ఇప్పటివరకు సాగులో కూడా పంటలు పెడుతున్నట్లు తెలిపారు. కొంతమంది ఈ సర్వే నెంబర్ పైన హక్కు ఉందని కోర్టుకు వెళ్లారని కోర్టులో కూడా కొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత 2019లో మాకు హక్కు ఉంది అని వెళ్ళిన సాతర్ల కిష్టప్ప, వెంకట లక్ష్మమ్మ, మరియమ్మలకు ఎటువంటి రికార్డులు కోర్టుకు చూపకపోవడం చేత కోర్టు నరేంద్రకు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. కోర్టు ఉత్తర్వుల మేరకు అప్పటి తహసీల్దార్ పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేశారని, తనకు 2982 ఖాతా నెంబర్ కేటాయించడం జరిగిందన్నారు. 2023 సంవత్సరంలో నరేంద్ర కు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలన్నీ రెవెన్యూ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రద్దు చేశారని అప్పటి నుంచి ఇప్పటివరకు తహసీల్దార్, జిల్లా కలెక్టర్ ఆర్డీవో కార్యాలయాలకు తిరిగి తిరిగి మానసికంగా కృంగిపోయామని భార్యాభర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. మా పేరుతో ఉన్న ఆన్లైన్ భూమిని మరొకరి పేరుతో ఆన్లైన్ చేయడం ద్వారా దానిని రద్దు చేయడానికి అనేక సార్లు అధికారులకు తమ వద్ద ఉన్న ఆధారాలు అన్నిటిని ఇవ్వడం జరిగిందని తెలిపారు .ఈ క్రమంలోనే ఇటీవల ఆర్డీవో సువర్ణ కు తమ సమస్యను అర్జీ రూపంలో తెలియజేయండి సమస్య ను సానుకూలంగా విని పరిశీలించి తమ పేరిట ఎకరా భూమిని ఆన్లైన్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. 2025 నవంబర్ నెలలో పుట్టపర్తి డివిజనల్ అధికారిని పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయడానికి ఆర్ సి నెంబర్ 387 జీవోను ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని శుక్రవారం తహసీల్దార్ మనోజ్ కుమార్ రెడ్డిని కలిసి న్యాయం చేయాలని కోరిన స్పందించ లేదన్నారు. అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలసి పోయామని మీడియా ముఖంగా తమ బాధను వెల్లడించామన్నారు. ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని లేని పక్షంలో తమ పిల్లలతో సహ కలెక్టర్ కార్యాలయం ముందు సమస్య పరిష్కారం అయ్యేవరకు కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై తహసీల్దార్ మనోజ్ కుమార్ రెడ్డిని వివరణ కోరగా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు భయముతక నరేంద్రకు 50 సెంట్లు భూమిని ఆన్లైన్ చేయడానికి సిఫార్సు చేయడం జరిగిందని నరేంద్ర మొత్తం ఎకరా భూమి తన పేరున ఎక్కించాలని డిమాండ్ చేస్తున్నారని, ఈ విషయం తన పరిధిలో లేదని తెలిపారు. ఈ సమస్యను మరోసారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.



# ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ.2లక్షల విరాళం...

**ఎమ్మెల్యే అడుగుజాడలో నడుస్తున్న ఎమ్మెల్యే వీరాభిమాని ...**
**ఎమ్మెల్యే చేతుల మీదుగా 2లక్షలు ప్రధాన ఉపాధ్యాయునికి అందజేత...**



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సురేంద్రబాబు బాటలు వేస్తుంటే, అదే బాటలో ఎమ్మెల్యే సురేంద్రబాబు వీరాభిమాని రామావత్ జగనాథ్ పద్మావతి దంపతులు.. దాదాపుగా రెండు లక్షల నూట పదహారు రూపాయలు మాకొడికి పాఠశాల అభివృద్ధికి విరాళం ఇవ్వడం, తన నాయకుడు సురేంద్రబాబు చేతుల మీదుగా ఇవ్వడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరాభిమాని.. జగన్నాథ్ నాయక్ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే సురేంద్రబాబు నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఆకర్షణీతులై ఆయన ఆశయాలను అనుకూలంగా మా గ్రామ పాఠశాల అభివృద్ధికి చిన్నపాటి సహాయం చేశానని రహమత్ జగనాథ్ పేర్కొన్నారు. మా గ్రామంలో ఉపాధ్యాయుడు బద్దే నాయక్ మా గ్రామ పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని, వారికి కృతజ్ఞతలు గ్రామ ప్రజల నుంచి తెలిపామన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ఎంత ఉండి ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతీ కార్యక్రమంలో పాల్గొంటామని రామావత్ జగన్నాథ్ నాయక్ పేర్కొన్నారు.. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలు చిన్నపాటి అభివృద్ధిని కూడా పెద్ద మనసుతో ప్రజాప్రతినిధి అయిన నా అడుగుజాడలను నడవడం, నాకు సహకరించి అభివృద్ధికి బాటలు వేయడం సంతోషమని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రామావత్ జగన్నాథ్ కు పద్మావతి దంపతులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఘన సన్మానం చేశారు.



## గరికపాటి ఆధ్యాత్మిక కార్యక్రమానికి. జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ను, ఆహ్వానించిన... ఆలయ చైర్మన్..

### పట్టాభిరామస్వామి కమిటీ సభ్యులు ప్రముఖులకు ఆహ్వానం..



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** గత 15 రోజుల నుండి పట్టణంలోని పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ అవినాష్ చౌదరి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రజానీకం ఘనంగా నిర్వహించారు. ఏడవ తేదీ శనివారం పట్టణంలోని ఆధ్యాత్మిక గురువు, ప్రవర్చనకర్త గరికపాటి నరసింహారావు ప్రవచన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జగదీష్, జిల్లా కలెక్టర్ ఆనందును పట్టాభిరామస్వామి ఆలయ చైర్మన్ అవినాష్ చౌదరి, ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు

## దళితుల భూ సమస్యలు పరిష్కరించండి

### దీపికవేణు రెడ్డిని సన్మానించిన మడకశిర వైకాపా నాయకులు..

**హిందూపురం మడకశిర మేజర్ న్యూస్:** సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసిపి ఇంచార్జ్ దీపిక వేణు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మడకశిర నియోజకవర్గం వైకాపా నాయకులు..ఇటీవలే సత్యసాయి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మడకశిర మండలం చందకచర్ల తిమ్మారెడ్డి హిందూపురంలో వేణు రెడ్డిని కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగినది. ఈ సందర్బంగా వేణురెడ్డి, మాట్లాడుతూ వైయస్సార్సీపి అధికారంలో ఉన్నప్పుడు ఎంతో నిజాయితీగా ప్రజలకు పరిపాలన అందించి ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి నేరుగా అందేలా అహర్నిశలు ప్రజల కోసమే శ్రమించిన పార్టీ వైసీపీ పార్టీ ఈ విషయంపై వైసిపి పార్టీలోని నాయకులు కార్యకర్తలు యువతకు మరియు ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డితో పాటు స్థానిక నాయకులు బండి రాము వినయ్ రెడ్డి వెంకీ నవీన్ ఆంజనేయులు మడకశిర నియోజకవర్గం వైకాపా నాయకులు కేపీ దివాకర్ హరిప్రసాద్ మల్లేషప్ప దేవరాజు మైనార్టీ నాయకులు షఫీ ఉల్లా చందకచర్ల వార్డ్ మెంబర్లు రమేష్ మంజునాథ్ గిరీష్ విజయ్ కుమార్ మంజు శశిధర్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టా, పాసుబుక్కులు చేయకుండా వేధిస్తున్నారు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రైతు నుండి కొనుగోలు చేసిన.. భూమిని.. తన పేరు మీద చేయాలని.. ఎళ్ళు తరబడి తిరుగుతున్న.. డిఆర్ఓ మలోల, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు అధికారుల.. ఈగో, ధన దాహంతో.. పనిచేయకుండా వేధిస్తున్నారని సత్య సాయి జిల్లా ధర్మవరం మండలం వెంకట తిమ్మాపురం గ్రామానికి చెందిన సాకే వీరాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2020లో నేను నార్పల మండలం నడిమి దొడ్డి గ్రామపంచాయతీలో బెస్త ఓబులేసు కు చెందిన 8 ఎకరాల భూమిని రూ.15 లక్షలకు కొనుగోలు చేశానని, అయితే ఈ భూమిని బెస్త ఓబులేసు సమీప బంధువు బెస్త మల్లయ్య తన పేరు మీద నకిలీ పట్టా చేయించుకున్నారన్నారు. దీనిపై హైకోర్టుకి వెళ్లడంతో... సాకే రామాంజనేయులకు వారం రోజుల్లోగా భూమి స్వాధీనం చేయాలని ఆదేశించిందని, ఆదేశాల ప్రకారం



భూమిని నా పేరు మీద చేయాలని అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు కోరగా... ఇంత అమౌంట్ ఇస్తే.. మారుస్తానని చెప్పగా.. తాను అంతా అమౌంట్ ఇవ్వలేదని చెప్పనన్నారు. ఈ క్రమంలోని భూమి మార్పు కోసం తిరుగుతున్న తనకు.. డిఆర్ఓ మలోల డ్రైవర్.. శ్రీకాంత్.. నేను డిఆర్ఓ సార్ తో మాట్లాడి.. 8 ఎకరాల భూమిని.. నీ పేరు మీద పట్టా, పాస్ బుక్ చేయిస్తాను అని చెప్పి... పరిచయం చేసి..... అక్కడ కూడా తగినంత అమౌంట్ తీసుకొని.. తర్వాత పాస్ బుక్కులు ,పట్టా చేయాలని డిఆర్వో ఆర్డీవో కేశవ నాయుడుకు ఫోన్లో అనేకమార్లు చెప్పారన్నారు. దీంతో ఆర్డీవో కక్ష కట్టి... భూమిని నా పేరు మీదకు మార్చకుండా.. ఈ ఇద్దరు అధికారులు ఈగో తో నా సమస్య పరిష్కరించకుండా.. తీవ్ర ఇబ్బందులు కురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్పందించి నాకు న్యాయం చేయాలని సాకే రామాంజనేయులు కోరారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు స్వచ్ఛందంగా పాల్గొనండి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12న చేపడుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో నారాయణస్వామి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ ఎజెండాను మరింత అమలు జరుపుతున్నారన్నారు. 2025 నవంబర్ 21వ తేదీన నాలుగు కార్మిక కోడ్లను అమలు చేయాలని పూనుకున్నారనీ,తద్వారా కార్మిక ఉద్యమం పోరాడి అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటిని రద్దు చేయాలని భావించారు రాజ్యాంగ స్ఫూర్తిని సుప్రీంకోర్టు తీర్పులను ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలు అన్నిటిని భూస్థాపితం చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పడిందన్నారు. కార్మికులను కట్టి బానిసలుగా మార్చాలనుకున్నారు.. కార్మిక కోడ్లు అమల్లోకి వస్తే ఎనిమిది గంటల పని దినం కనీస వేతనాలు సామాజిక భద్రత సంఘం పెట్టుకునే హక్కు సంఘాలు రిజిస్ట్రేషన్లు సంఘాల గుర్తింపు సమిష్ఠ బేరసారాలు హక్కు సమ్మె హక్కు ఆందోళనలు చేసే హక్కు కోల్పోతారన్నారు. రైతన్న హక్కులపై ప్రయోగించడానికి మూడు వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రైతు సంఘాల సుదీర్ఘ సమరశీల పోరాట ఫలితంగా వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు అనంతపురం జిల్లాలోని ప్రజా సంఘాలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు మల్లికార్జున, రాజారెడ్డి, సింగనమల నియోజవర్గ కార్యదర్శి నారాయణస్వామి ,రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రమేష్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్వతి ప్రసాద్, పద్మావతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లా స్వామి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, నాయకులు శ్రీకాంత్ ,యశోదమ్మ, కమ్మక్క తదితరులు పాల్గొన్నారు.




## దళితుల భూ సమస్యలు పరిష్కరించాలి



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** దళితుల భూ సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కోరారు. శుక్రవారం కళ్యాణ దుర్గం ఆర్డీఓ వసంత బాబును దళిత భూ బాధితులతో కలసి సమస్యలు పరిష్కరించాలని సాకేహరి వినతి పత్రం అందజేశారు. అనంతరం సాకే హరి విలేకరులతో మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్ పరిధిలోని మల్లిపల్లి,రాంపురం,చిన్నంపల్లి,మల్లాపురం,వెంకటాం పల్లి, కూరాకుల పల్లి గ్రామాల దళితుల భూ సమస్యలు ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోక పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఇప్పటికే బాధితులు తహసీల్దార్,ఆర్డిఓ,జిల్లా కలెక్టర్ ల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. అధికారులు మాత్రం కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఏళ్ల తరబడి కాలయాపనతో కబ్జాదారులు దర్జాగా భూములు ఆక్రమించుకుంటూ బాధితులు భయపెట్టడం జరుగుతోందన్నారు. సాగులో ఉంటే ఆన్ లైన్ తొలగిస్తారు. రికార్డుల్లో ఉంటే సాగులోకి రానికుండా దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా దళిత భూ సమస్యలను గుర్తించి సత్వర పరిష్కారానికి మార్గం చూపాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జేఏసీ తాలూకా అధ్యక్షులు చెలిమప్ప కంబదూరు,కళ్యాణదుర్గం మండల అధ్యక్షులు కురాకులపల్లి గోపాల్, మల్లీపల్లి మధు. నాయకులు ఎనుముల మల్లేష్ మాధవ రామ్ మోహన్ నాగభూషణ,భూ బాధితులు గౌరమ్మ, మల్లికార్జున,వన్నూర్ స్వామి,చెన్నప్ప,వెంకటేష్. అంజినమ్మ,లక్ష్మీదేవి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చిన్న పిల్లల వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

### స్పందన హాస్పిటల్ అధినేతలు డా బషీర్, డాక్టర్ సోనియా





**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయిబాబా గుడి వద్ద గల స్పందన హాస్పిటల్ లో ఈ నెల 8వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చిన్న పిల్లల ఉచిత వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు స్పందన హాస్పిటల్ అధినేతలు డా బషీర్, డా సోనియా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు జలుబు, అన్ని రకముల జ్వరాలు దగ్గు, పచ్చకామెర్లు, బేదులు ప్రత్యేక వైద్య పరీక్షలు అందించి ఉచితముగా మందులను పంపిణీ చేస్తామని తెలిపారు. అవసరమైన చిన్న పిల్లలకు ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత వైద్య సేవలను అందిస్తామని తెలిపారు. పురిటి పిల్లల కోసం ప్రత్యేక వైద్య పరికరాలు కూడా కలవని తెలిపారు. కావున ఈ శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## 12వ పిఆర్సి కమిటీ అమలు, మధ్యంతర భృతి తదితర ఆర్థిక అంశాలపై ముఖ్యమంత్రి పోస్ట్ కార్డ్ యుటిఎఫ్ ఉద్యమం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని శాంతినగర్ హై స్కూల్ నందు శుక్రవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ద్వారా తమ ఆర్థిక సమస్యలను పిఆర్సి, ఆర్థిక ఇతర డిమాండ్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో 200 పోస్ట్ కార్డులను పోస్ట్ ద్వారా మొదటి విడతలో పోస్ట్ ద్వారా పంపడమైనది. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణ గౌరవ అధ్యక్షులు కేవీ నాగిరెడ్డి, సాయి గణేష్, ప్రదీప్ కుమార్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాపతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన బి. ఎస్ మక్బుల్

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పి. కొత్తపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వనం వెంకట రమణా రెడ్డి (74) గతవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కదిరి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త బియస్ మక్బుల్ అహ్మద్ శుక్రవారం మృతుని గృహానికి వెళ్లి కుమారులు వనం శ్రీనివాస్ రెడ్డి, వనం గోపాల్ రెడ్డి లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి, సీనియర్ నాయకుడు కె.రమణ రెడ్డి, ఎస్టీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ హైటెక్ రమణ , ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆనంద్ రెడ్డి , అసెంబ్లీ ట్రేడ్ యూని యన్ కన్వీనర్ ఖాదర్ వలి, మాజీ డైరెక్టర్ ఆదిమూర్తి, మండల కార్యద ర్శులు గురుప్రసాద్, కృష్ణమూర్తి, మండల విద్యార్థి విభాగం మహేంద్ర నాయక్, బూత్ కన్వీనర్లు, రామాం జులు నాయక్, లోకేశ్వరరెడ్డి, వలి, గ్రామ కన్వీనర్ లు సూర్యశేఖర్ రెడ్డి, పల్లె, వెంకట్ రెడ్డి తదితరులు, పాల్గొన్నారు.

## హనుమంతరాయుడు అకాలమరణం బాధాకరం

### మాజీ ఎంపీ తలారి



**కుందుర్పి (మేజర్ న్యూస్) :** మండలం పరిధిలోని యర్రగుంట గ్రామానికి చెందిన హనుమంతరాయుడు అనారోగ్యంతో (40) మరణించాడు. విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య శుక్రవారం ఎర్రగుంటలో మృతుడి నివాసానికి చేరుకుని పూలమాలలో నుంచి నివాళులర్పించి,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెబుతూ మీకుటుంబానికి అన్ని రకాలుగా పార్టీ అండగా ఉంటామన్నారు.రాయుడు చిన్నవయసు లోనే మృతి చెందడం అత్యంత బాధాకర మన్నారు.రంగయ్యతోపాటు వైసీపీ మండల కన్వర్టర్ హనుమంతరాయుడు, ఎస్సీసెల్ రాష్ట్రనేత నాగరాజు,బీసీసెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈర్లగొంది రాము,మాజీ సింగల్ విండో అధ్యక్షులు వన్నూర్ రెడ్డి, సర్పంచులు విశాలాక్షి, గంగాధర,వాల్మీకి మాజీ డైరెక్టర్ పాలాక్షి, తాలూకా మహిళ అధ్యక్షురాలు నాగలక్ష్మి,మాజీ జడ్పీటీసీ రాజగోపాల్,క్రిస్టియన్ మైనార్టీ జిల్లానేత హనుమంతు,వైసీపీ నాయకులు జయసింహ, నిజవల్లి బాబు, వివిధ మండలాల కన్వీనర్లు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళుల ర్పించారు.

## మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం

### హేమావతిలో వైకాపా శ్రేణుల వ్యాఖ్య



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వైఎస్ఆర్సిపి మండల సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు రమేష్ రెడ్డి, మడకశిర నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈరలకప్ప, మండల పరిశీలకులు వైసి గోవర్ధన్ రెడ్డి, టీ శ్రీరాములు, కోడిపల్లి కామరాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర బిసి విభాగ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, జిల్లా వైకాపా కార్యదర్శి మాజీ జెడ్పిటిసి జిబి శివకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారానికి రాకముందు ఇచ్చినటువంటి హామీలను ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు అమలు చేయలేదని వారు ధ్వజమెత్తారు. ప్రతిసారి టిడిపి అధికారంలోకి వచ్చింది అంటే మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి తెదేప అధికారంలోకి వచ్చిందని వారు గుర్తు చేశారు. అంతేకాకుండా దొంగ దొంగ అన్నట్టు చంద్రబాబు చేసే పనులకు తానా తండాన హనీ చప్పట్లు కొట్టడానికి కొన్ని మీడియా సంస్థలు ఆయనకున్నాయని వారు పేర్కొన్నారు. ఇంకా లోకేష్ బాబు అయితే అవసరము ఉన్నటువంటి వ్యక్తులకు ఉచితంగా ప్రభుత్వ భూములను దానం చేసే వ్యక్తుల మొదటి వ్యక్తి అని వారు తెలియజేశారు. దానికి ఉదాహరణం రాష్ట్ర రాజధాని అమరావతిలో ఎకరా భూమిని 99 పైసలు ఇచ్చినటువంటి ఘనుడు ఎవరన్నా ఉన్నారు అంటే నారా లోకేష్ అని వారు తెలియపరచారు. రాబోయే ఎన్నికలలో జగనన్న సీఎం అయ్యేదాకా ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు సైనికుల పనిచేయాలని సూచించారు. జగనన్న సీఎం అయిన వెంటనే 2.0 అధికారం ఎలా ఉంటుందో ఇప్పుడు రెడ్ బుక్ రాజ్యాంగం జరుగుతుందని ఆరోపించారు. అప్పుడు జగనన్న 2.0 అధికారం ఎలా ఉంటుందో చూపిస్తామని తెదేపా నాయకులను హెచ్చరించారు. ప్రతి గ్రామపంచాయతీ కేంద్రంలో మండల స్థాయిలో అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దీనితోపాటు వైసీపీ కార్యకర్తలకు లక్షల్లో ఇన్సూరెన్స్ ఉంటుంది. దానిని సద్వినియోగం చేసుకోవాలంటే డిజిటల్ ఐడెంటి కార్డు అప్లై చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎంపీటీసీలు నారాయణ గౌడ, కేంచప్ప, గుడిబండ మండల కన్వీనర్ ఎంజార్ గౌడ, మాజీ డైరెక్టర్లు గగన, వీర కేతప్ప, మాజీ టెంపుల్ చైర్మన్ మంజునాథ్, నరసింహారాజన్న, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మరియు హేమావతి ఇంచార్జ్ ఏ నారాయణప్ప, జిల్లా ఎస్సీ సెల్ సభ్యులు బీడీ నరసింహ రాజా, బసవరాజు, మాజీ సర్పంచ్ ప్రసాదు, ఆటో తిప్పయ్య, సురేష్, నాగరాజు, లక్ష్మీనరసింహ, గోపి, గొల్ల మారణపల్లి దేవరాజు, మొబైల్ రంగనాథ్, వీరాపురం సురేష్, రాజేష్, కేంకెర శ్రీనివాస్, దేవేంద్ర, గొల్ల రంగనాథ్, శివన్న, నరసింహ, హేమావతి మంజన్న, కో ఆప్షన్ సభ్యులు రసూల్ భాష, ఉదుగురు నాగరాజు, నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఉపయోగపడేలా చెరువు నీరు వదలండి

**శింగనమల,మేజర్ న్యూస్ :** బిజేపి శింగనమల నియోజకవర్గ అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి వినతిపత్రం అందజేశారు. పుట్లూరు మండలంలోని పుట్లూరు చెరువు నుండి అధికారికంగా పెద్ద తూము నుండి వెంటనే మీరు వదలాలని తెలిపారు.నీరు వదలడం పుట్లూరు,చింతలపల్లి, నాగిరెడ్డిపల్లి, తక్కలపల్లి రైతులకు ఎంతో ఉపయోగకరమనీ తెలిపారు.
సుబ్బరాయుడు సాగర్ నుండి రామలింగాయపల్లి జాజి వంక మీదుగా కాలువ నిర్మాణం చేపట్టి పుట్లూరు చెరువుకు నీరు వదలితే నీరు ఐదే గంటలలో చెరువుకు వచ్చే అవకాశం ఉందని రెండు రోజులలో చెరువు నిండుతుందని తెలిపారు. కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులు నిండే అవకాశం ఉందని తెలియజేశారు.





## తెదేపా పరిశీలన శిక్షణ కార్యక్రమానికి హాజరైన చైర్మన్ లక్ష్మీనారాయణ

**మడకశిర, మేజర్ న్యూస్:** మంగళగిరి లోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో శుక్రవారం తెదేపా పార్టీ పరిశీలన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో తోపాటు ఏపీ ఐ ఐ సి డైరెక్టర్ రామకృష్ణ, నియోజకవర్గం లోని అగళి జడ్పీటీసీ ఉమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, దాసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో 9వ వార్షికోత్సవ వేడుకల నిర్వహణ

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమల పరిధిలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల కళాశాల 9వ వార్షికోత్సవ వేడుకలు కళాశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా గుడిబండ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు పోతురాజు ప్రసాద్ మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు మరియు గురుకుల విద్యా సంస్థల విశ్రాంత అధికారి సత్యనారాయణ శెట్టి తదితరులు పాల్గొని పాల్గొన్నారు మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు.ఈ సందర్భంగా పోతురాజు ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా సామాజిక స్పృహ కలిగి ఉండి గురుకులాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న అత్యాధునిక వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఈ కళాశాల కీలక పాత్ర పోషిస్తోందని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరాలని తెలియజేశారు.అనంతరం సత్యనారాయణ శెట్టి మాట్లాడుతూ విద్యా సంస్థల నిర్వహణలో క్రమశిక్షణ పారదర్శకత ప్రాముఖ్యతను వివరించారు.తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ జానపద నృత్యాలు నాటికలు ఆహూతులను ప్రదర్శించారు.ఈ ప్రదర్శనలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యా సంవత్సరం పొడవునా విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు గుర్తుగా క్రీడలు మరియు సాంస్కృతిక పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

## పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై చర్చించి, పలు డిమాండ్లతో కూడిన తీర్మానాలను ఆమోదించారు. సభ్యత్వ నమోదు అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించకూడదని పేర్కొన్నారు. వారి ప్రధాన డిమాండ్లు ఇవే పెండింగ్‌లో ఉన్న 4 డీఏ లను వెంటనే ప్రకటించాలి. 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2021లో ప్రకటించిన డీఏ బకాయిలను తక్షణమే ఉపాధ్యాయుల పీఎఫ్ ఖాతాలకు జమ చేయాలి. వెంటనే నూతన పీఆర్సీ కమిషన్‌ను నియమించి, 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలి. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పీఎల్ ఎన్‌కాష్‌మెంట్ నిధులను మంజూరు చేసి, నేరుగా ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయాలి. మోడల్ స్కూళ్లలో ప్రతి 125 మంది విద్యార్థులకు ఒక ప్రధానోపాధ్యాయుడు మరియు ఐదుగురు ఉపాధ్యాయులను నియమించాలి. అలాగే ఉన్నత పాఠశాలల్లో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను వెంటనే తీర్చాలి. ఉపాధ్యాయుల సర్దుబాటు లేదా రేషనలైజేషన్ ప్రక్రియను కనీసం రెండు సంవత్సరాల వరకు చేపట్టకూడదని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా బాధ్యులు వెంకట నారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు నారాయణస్వామి, గౌరవాధ్యక్షులు రామకృష్ణ, సంఘ సభ్యులు రెడ్డి రామసుబ్బారెడ్డి, మహిళా కార్యదర్శి సౌదామిని, సోమలా నాయక్ తదితరులు పాల్గొని సభ్యత్వ నమోదును విజయవంతం చేశారు.



# సాయినగర్‌లో విద్యుత్ సమస్యను పరిష్కరించండి

## ఏడీఏకి వినతి పత్రం అందజేసిన బిజెపి వార్డ్ ఇంచార్జ్ ఓం ప్రకాష్ గౌడ్

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ :** 22వ వార్డు సాయినగర్ (218 బూత్)లో ఏళ్ల తరబడి పీడిస్తున్న వోల్టేజ్ సమస్య నేడు తీవ్రరూపం దాల్చింది. ఒక్కసారిగా హై-వోల్టేజ్ రావడంతో నాగేంద్ర, లక్ష్మీనారాయణమ్మ, ముత్యాలు సహా సుమారు 30 ఇళ్లలో టీవీలు, ఫ్రిడ్జ్‌లు, మిక్సీలు కాలిపోయాయి. బాధిత ప్రజలతో కలిసి వార్డు బీజేపీ ఇంచార్జ్ ఓంప్రకాష్ గౌడ్ ఎలక్ట్రికల్ ఏడిఈ కి బాధితులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యను మంత్రివర్యులు సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లి, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ద



# కొల్లాపురమ్మ ఆలయం చుట్టూ ఉన్న ముళ్ళపొదలు తొలగించిన అధికారులు

**పరిగి మేజర్ న్యూస్ ;** మండల పరిధిలోని పెద్దరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన కొల్లాపురమ్మ అమ్మవారి ముత్యాలమ్మ జాతర మహోత్సవం 11 సంవత్సరాల తరువాత జాతర దగ్గరపడుతున్న సందర్భంగా పెన్నానది పరిసర ప్రాంతాలు ముళ్లపొదలు నిండి ఉన్నాయి అని మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకొని వెళ్ళడంతో వెంటనే స్పందిస్తూకొడిగేనహళ్లి పంచాయతీ అధికారులు ద్వారా శుక్రవారం పెన్నా నది ఒడ్డున జేసీబీ తో చుట్టూ ముళ్లపొదలు తొలగించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా కార్యదర్శి డిఎన్ ప్రవీణ్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి అరుణ జులారెడ్డి రాజగోపాల్ రెడ్డి కృష్ణారెడ్డి నారాయణరెడ్డి సదాశివ రెడ్డి ఆకులప్ప మంజునాథ్ శివ అశోక్ తలారి సిద్దప్ప పూల ప్రభాకర్ నాగిరెడ్డి హరికుమార్ సిద్దారెడ్డి ఉగ్రారెడ్డి సోమప్ప మంజు ప్రవీణ్ శ్రీధర్ చెన్నకేశవ రెడ్డి లచ్చి కుమార్ రవి మండ్లి శంకరప్ప చందు మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.



# శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సన్నిధానంకు స్లాబ్ పనులు ప్రారంభం...

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణంలో బాపూజీ నగర్ నందు నూతనంగా నిర్మించుచున్న శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి సన్నిధానంకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్లాబ్ వెయు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ ఆకుల ఉమేష్ బాపూజీ నగర్ గ్రామ పెద్దలు, పకీరప్ప, మోహన్ బాబు , ఆంజనేయులు, సుమో శీన, భార్గవ్, బాపూజీ నగర్ శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి సన్నీదాన కమిటీ సభ్యులు,చక్రవర్తి(చక్రి) కుమార్ దేవాలయానికి సహకరించిన దాతలు, బాపూజీనగర్ వాస్తవ్యులు వెంకటేషులు, చిన్న ,ఆంజనేయులు (బజ్జి) ,సుధాకర్, వెంకటేష్ ,సన్నీ, శ్రీనివాసులు, విమల్ , హనుమంతు, రామాంజి ,ప్రెవిన్, శివ ,నాని, శంకర, తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వివాహ ఆహ్వానం

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను రాయదుర్గం నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప తను కుమారుడు నరేంద్ర వివాహానికి ఆహ్వానించారు. వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ఉపకార్యదర్శి నారాయణస్వామి, న్యాయ సలహాదారులు రవిచంద్ర తో పాటు ధర్మవరం లో ని ఎన్డీయే కార్యాలయంలో శుక్రవారం మంత్రిని కలిసిన బండి కిష్టప్ప రాయదుర్గం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో జరిగే తన కుమారుడి వివాహానికి తప్పకుండా రావాలంటూ పత్రిక ఇచ్చి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు బోయపాటి ప్రకాష్, హరీష్, ముత్తయ్య, గొల్ల గోపాల్, గోల్డ్ విజ్జి, గాజుల భీమరాజుతో పాటు పొగాకు రామచంద్ర, పెనుగొండ ఈశ్వరయ్య, విశ్రాంత ఉద్యోగి రామాంజినేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** 12న చేపట్టనున్న.. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం కోరుతూ శుక్రవారం సిపిఎం రైతు సంఘం కార్యాలయంలో సమ్మె కరపత్రాలను నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి ,కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల రంగయ్య, సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బి హెచ్ రాయుడు, పండ్లతోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ రద్దు చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని, వి బి జి రాంజీ పథకాన్ని ఉపసంహరించుకోవాలని... తదితర డిమాండ్లతో చేపడుతున్న సార్వత్రిక సమ్మెలో . కార్మికులు ,కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# ద్విచక్రవాహనం ఢీ కొని ఇద్దరు విద్యార్థులకు గాయాలు

## పాఠశాల ముందు స్పీడ్ బ్రేకర్ వేయాలని కోరుతున్న స్థానికులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ముందు శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల మేరకు గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామానికి చెందిన తస్మియా జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఆ బాలిక గ్రామం నుండి వచ్చి, బస్టాండులో దిగి కళాశాల కు వెళుతుండగా, కళాశాల ముందు ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొనింది. ద్విచక్రవాహనం నడుపుతున్న పవన్ కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇతడు డి.హీరేహాళ్ మండలం తమ్మేపల్లి గ్రామం నుండి ద్విచక్రవాహనంలో కళాశాలకు వచ్చాడు. అయితే బాలుడు చదివుతున్న కళాశాల తాను వస్తున్న కణేకల్లు రోడ్డులోనే ఉంది. కళాశాలను దాటి బస్టాండ్ వైపు అతివేగంగా వస్తూ బాలికల జూనియర్ కళాశాల ముందు తస్మియాను ఢీ కొనడంతో ఇద్దరు కిందపడ్డారు. ఇద్దరికి తలకు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన ఇద్దరు విద్యార్థులను, అక్కడే ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, ప్రథమ చికిత్స చేసిన అనంతరం, అనంతపురం సర్వజన ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రాంతంలోనే జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, పక్కనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఎదురుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఉన్నాయని, అంతే కాకుండా 200 మీటర్ల దూరంలో పాత బస్టాండ్ ఉండడం తో ఈ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది కావున స్పీడ్ బ్రేకర్ వేయాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.





# కేబుల్ వైర్లు దొంగలించిన కేసులో నిందితులను పట్టుకున్న పోలీసులు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండలంలోని హీరేహాళ్, సిద్దాపురం పొలంలో కేబుల్ వైర్లను 4 రోజుల కిందట దొంగలించుకునిపోయిన విషయం విధితమే... ఈ నేపథ్యంలో శుక్రవారం ఓబులాపురం చెక్ పోస్ట్ వద్ద ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి సుమారు 50 వేల రూపాయలు విలువ చేసే కేబుల్ వైర్లను, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.. నిందితుల వివరాలిలా...ద కర్ణాటకలోనే బళ్లారి జిల్లా గుడారినగర్ కు చెందిన శ్రీను, పరుశురాం లను అరెస్ట్ చేసి కోర్ట్ కు తరలించినట్లు ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.. హెడ్ కానిస్టేబుల్ గంగన్న , శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, మల్లికార్జున, నాగరాజు, పాల్గొన్నారు..








# సంతే కొండాపురంలో మాజీ ఎంపీకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

**మారమ్మ విగ్రహ ప్రతిష్టకు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ**

**మాజీ ఎంపీ తలారి రంగయ్య ను ఘన స్వాగతం పలికిన సంతే కొండాపురం ప్రజానికం**

**ఈ గ్రామ ప్రజల స్వాగతం నేనెప్పటికీ మరువలేను - మాజీ ఎంపీ తలారి రంగయ్య**

బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సంతే కొండాపురం గ్రామంలో మాజీ ఎంపీ తలారి రంగయ్యకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య మారెమ్మ విగ్రహ ప్రతిష్టకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మాజీ ఎంపీ తలారి రంగయ్యను భుజాలపై మోసి భారీ ఊరేగింపుగా దేవి మాత ఆలయం దగ్గరకు ప్రజలు తీసుకెళ్లారు. అనంతరం మారమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎంపీ పాల్గొని, అనంతరం పర్యావరణ పరిరక్షణ భాగంగా దేవాలయంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య మొక్కలు నాటి, భక్తి భావంతో సామాజిక బాధ్యతను చాటుకోవడం పట్ల గ్రామస్తులు ప్రజలు మాజీ ఎంపీ తలారి రంగయ్య పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలు దేవి మాత ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని దేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. సంతే కొండాపురం గ్రామంలో గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా నన్ను ఆహ్వానించి, భారీ ఊరేగింపుగా దేవి మాత ఆలయానికి తీసుకెళ్లడం నా శ్వాస ఉన్నంత వరకు సంతే కొండాపురం గ్రామ ప్రజానీకానికి రుణపడి ఉంటానని మాజీ ఎంపీ తలారి రంగయ్య భావిద్వేగానికి గురై ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడగట్ట నారాయణ, చామలూరు రాజగోపాల్, పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, కంభం చంద్రశేఖర్ రెడ్డి ఆంజనేయులు ఎమ్మెస్ హనుమంత రాయుడు గోళ్ళ సూరి కోనాపురం గంగాధరప్ప, కామక్కపల్లి మల్లీ, రామాంజనేయులు యాదవ్ పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.






## పుట్టిన ఊరి రుణం తీర్చుకుంటున్న విద్యుత్ శాఖ ఉద్యోగి....

రూ.21,000లు విరాళం

**శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పిలుపుతో స్పందిస్తున్న గ్రామస్తులు**

**పాఠశాల అభివృద్ధి కోసం నేను సైతం అంటున్న లైన్ మెన్ ప్రసాద్**


శెట్టూరు, మేజర్ న్యూస్ : తాను పుట్టిన ఊరు చదువుకున్న పాఠశాల అభివృద్ధి పథంలో పయనించాలనే సంకల్పంతో మాకొడికి గ్రామ నివాసి, విద్యుత్ శాఖ ఉద్యోగి తన వంతు సాయం అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. మాకొడికి గ్రామంలోనే జూనియర్ లైన్ మ్యాన్ గా విధులు నిర్వహిస్తున్న ముత్తరాసి ప్రసాద్. స్థానిక పాఠశాల అభివృద్ధి కోసం రూ.21,000లు విరాళంగా అందజేశారు. ?సొంత గ్రామంపై మమకారం ?గ్రామ ప్రజలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే పిలుపునకు స్పందించిన ప్రసాద్ శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి నగదును అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ, నిరంతరం గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండే ఆయన, విద్యార్థుల సౌకర్యాల కోసం తన వంతు బాధ్యతగా ఈ ఆర్థిక సాయం ప్రకటించడం విశేషం. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిన ఈ ఊరి పాఠశాల బాగుంటే, మన పిల్లల భవిష్యత్తు బాగుంటుంది. నా వంతుగా ఈ చిన్న సాయం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను అన్నారు. ఒకవైపు విద్యాశాఖ అధికారులు, మరోవైపు గ్రామస్థులు భారీగా విరాళాలు ఇస్తున్న తరుణంలో, గ్రామంలోనే పని చేస్తున్న ఉద్యోగి ప్రసాద్ స్పందించడం పట్ల పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన సేవా గుణం ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు స్ఫూర్తినిస్తుందని గ్రామ ప్రజలు కొనియాడారు.



## విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన

బొమ్మనహల్, మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ హై స్కూల్లో మాదకద్రవ్యాల నివారణ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు సుధాకర్, పీహెచ్సీ వైద్యాధికారి డా చల్ల శ్రీలక్ష్మి, ఏఎస్ఐ విజయకుమార్, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ అశోక్ అధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు మాదక ద్రవ్యాల నివారణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు, అలాగే ప్రతిజ్ఞ చేయించారు. నేటి బాలలే రేపటి పౌరులు మీరు మార్గదర్శకులు కావాలి ప్రతీది రెండు కోణాలలో చూడొచ్చు మంచి చెడు ప్రతి విషయంలో చెడును పారద్రోలి మంచినే గ్రహించాలి, చెడు వ్యసనాలు మంచిది కాదని వివరించడం జరిగింది. హెరయెన్ కొకైన్ అనే మాదక ద్రవ్యాలు చాలా ప్రమాదకరం అని పొగాకు తాగడం మరియూ పొగాకు పదార్థాలను వాడకూడదని మెదడు, లివర్ మరియూ అన్ని అవయవాలు క్యాన్సర్ బారిన పడి శ్వాసకోశ వ్యాధులకు గురై ప్రాణానికే ప్రమాదం అని యువత మంచి దారిలో నడిచి సమాజంలో మార్గదర్శకులు కావాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్ ఈశ్వరయ్య మాదక ద్రవ్యాల పైన పాటలు పాడి వినిపించారు విద్యార్థినీ, విద్యార్థులకు చైతన్యం కలిగించారు. అలాగే స్పర్శ్ కార్యక్రమంలో భాగంగా కుష్టునివారణ జనవరి 30వ తేదీన గాంధీ వర్ధంతి సందర్భంగా 13వరకు ఈ కార్యక్రమం జరుగుతున్నది. స్పర్ష లేని రాగి రంగు మచ్చలు గుర్తించి ప్రాథమిక అరోగ్య కేంద్రానికి పంపవలేను, ఎండీటీ మందులు అందుబాటులో వుంటాయి. స్పర్శలేని రాగి రంగు మచ్చలు వున్నచో డాక్టర్ గారీ నిర్ధారణ తరువాత చికిచ అందించ బడును అని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ తో కలెక్టర్ సందేశాన్ని, మలేరియా అధికారి భీమాతో సర్పంచ్ సందేశాన్ని, చదివి వినిపించారు. కార్యక్రమం అనంతరం మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞను, స్పర్శ్ ప్రతిజ్ఞను ఏఎన్ఏం భగ్యశ్రీ అందరితో పలికించారు. ఈ కార్యక్రమానికి వైద్యసిబ్బంది హెల్త్ సూపర్వైజర్ రుక్మిణీ, ఆశ లు పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్తీ లడ్డు వైసిపి దుశ్చర్యకు పరాకాష్ట...

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తే సహించం..**

**జనసేన నాయకులు నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కోట్లాదిమంది భక్తులు ఎంతో పవిత్ర భావనతో మహా ప్రసాదంగా భావించే తిరుమల లడ్డును కల్తీ చేయడం వైసిపి దుశ్చర్యకు పరాకాష్ట అని జనసేన నాయకులు నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసిపి పాపం చేసి.. కనీసం పశ్చాతాపం కూడా పడకుండా.. ప్రాయశ్చిత్త దీక్ష చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తే సహించేది లేదని హుస్సేన్ హెచ్చరించారు. వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకొని అఖిలాండకోటి బ్రహ్మండ నాయకుడికి చేసిన ద్రోహానికి పొర్లు దండాలు పెట్టిన వారు చేసిన మహా పాపం మాసిపోదన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ డ్రమ్స్ వితరణ చేసిన దంపతులు

నలుగురికి ఆదర్శం హెచ్ ఏం



కుందుర్పి(మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని సౌత్ స్కూల్ పాఠశాలకు కానిస్టేబుల్ రామలింగ వరలక్ష్మి దంపతులు 20,000 విలువ గలిగిన మైక్ సెట్, డ్రమ్ములను మండల విద్యాశాఖ అధికారి తిప్పేస్వామి చేతుల మీదుగా శుక్రవారం పాఠశాలకు విరాళంగా అందించారు. అదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న వరలక్ష్మి తనభర్త కానిస్టేబుల్ రవి)తో కలిసి 20వేల రూపాయలు విలువ చేస్తే వస్తువులను పాఠశాల అందించి ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచింది. ఈకార్యక్రమంలో గుంటకల్ కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న, వెటర్నరీ అధికారి మల్లికార్జున అనేకమంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






# గ్రామాల అభివృద్ధి కూటమి లక్ష్యం : ఎమ్మెల్యే అమిలినేని

**రూ.99లక్షల సీసీ రోడ్డు ప్రజలకు అంకితం.**

**ఎమ్మెల్యే అమిలినేనికి ఘనస్వాగతం**

**ఎర్రచిక్కమ్మ ఆలయానికి రూ.75 వేల విరాళం.**

కుందుర్పి(మేజర్ న్యూస్) గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని కల్యాణదుర్గం శాసనసభ్యులు సురేందర్ బాబు పేర్కొన్నారు. మండలంపరిధిలోని తెనగల్లు గ్రామంలో వివిధఅభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శుక్రవారం శ్రీకారంచుట్టారు. మండల పరిధిలోని తెనగల్లు గ్రామంలో గ్రామప్రజల ఆహ్వామంమేరకు విచ్చేసిన కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేందర్ బాబుకు అంగరంగ వైభవంగా గ్రామప్రజలు,ఘనస్వాగతం పలికారు గ్రామంలోరూ.99 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు శుక్రవారం ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అనంతరం భంభంబాబా అశమంలో ప్రత్యేకపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే ఎరచిక్కమ్మ దేవాలయాన్ని సందర్శించి దేవిఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే, గ్రామస్థుల విన్నపం మేరకు ఆలయఅభివృద్ధి కోసం తన స్వంతనిధుల నుంచి రూ.75 వేల విరాళాన్ని అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ గ్రామాలఅభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి గ్రామానికి అవసరమైనమౌలిక వసతులు కల్పించడమే,తమ లక్ష్యం అన్నారు. తెనగల్లు గ్రామ అభివృద్ధికి భవిష్యత్తులో మరిన్ని నిధులు అందిస్తామన్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ, మండల కన్వీనర్ ధనంజయ,నాయకులు రాఘవేంద్రబాబు, చన్నరాయప్ప మాజీ ఎంపిటిసి గోవిసిద్ధప్ప,అనేకమంది ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## శ్రీ మారెమ్మ, దేవమ్మ దేవతల విగ్రహా ప్రతిష్ట - పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని

గ్రామంలోని మహిళలందరికి లక్ష రూపాయలతో గాజులు వేయించిన ఎమ్మెల్యే

**అమ్మ వార్ల ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలి**

బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం సంతే కొండాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ మారెమ్మ, దేవమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టకు గ్రామస్థుల ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకి గ్రామస్థులు, చిన్నారులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అమ్మ వారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయం వద్ద నుంచి తిరిగి వస్తుండగా ఎక్కడ చూసిన గాజుల దుకాణాల వద్ద మహిళలు గాజులు కొంటుండటం చేసిన ఎమ్మెల్యే దుకాణం మొత్తం లక్ష రూపాయలకు కొనుగోలు చేసి గ్రామంలోని మహిళలకు గాజులు వేయించారు.





## సమ్మె వాల్ పోస్టర్లు విడుదల

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహల్ మండలాల అన్ని రంగాల కార్మికులు ఫిబ్రవరి 12 తారీఖు నిర్వహించే సమ్మె వాల్ పోస్ట్ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు.





## ఘనంగా ఎద్దుల శైలజమ్మ వర్ధంతి

**- 130 మంది ఆయాలకు చీరలు పంపిణీ**

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణములో మధ్యాన్న భోజన నిర్వహణ ఏజెన్సీ ఎద్దుల శైలజమ్మ 14 వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం 35పాఠశాలలో మధ్యహ్న భోజనం వడ్డించు 130 మంది ఆయాలకి కి చీరలను పంచడం జరిగినది.ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాడిపత్రి శాసనసభ్యులు అష్మిత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ మెనూ తో పాటు 5వేలు మంది పిల్లలికి పెరుగుఅన్నము ఇవ్వడం ప్రత్యేకత అన్నారు.అలాగే ఆయాలకి ప్రభుత్వం నుండి వేతనము వచ్చిన రాకపోయినా ప్రతినెలా 1వతేదీన వేతనాలు చెల్లించడం జరుగుతున్నది.శైలజమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆయాలకి ఏదో రూపంలో ప్రోక్షహకాలు ఇవ్వడం ఆనవహితి.ఈ సందర్బంగా ట్రస్ట్ నిర్మావహకులు మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా పిల్లలికి మంచిగా భోజనం అందించడమే మా ఉద్దేశ్యం అని నారాయణరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ ,భరత్ మండల విద్యాశాకాధికారులు నాగరాజు, రామగోవిందరెడ్డి, ఉపాధ్యాయులు రఘురామిరెడ్డి, ఉపేంద్ర ,శైలజమ్మ గారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి టీడీపీ సీనియర్ నాయకుడి చేయూత రూ.25,000లు విరాళం



శెట్టూరు, మేజర్ న్యూస్ : స్థానిక శాసనసభ్యులు శ్రీ సురేంద్ర బాబు పిలుపు మేరకు మాకొడికి ఉన్నత పాఠశాల అభివృద్ధికి విరాళాల ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో మాకొడికి గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు యల్లప్ప తన ఉదారతను చాటుకున్నారు. పాఠశాల మౌలిక వసతుల కల్పన కోసం తన వంతు సహాయంగా రూ.25,000లు నగదును విరాళంగా అందజేశారు.?గ్రామస్తులందరినీ సమన్వయం చేస్తూ, పాఠశాల బాగు కోసం యల్లప్ప స్వయంగా ముందుకు రావడం విశేషం. గ్రామ ప్రజలతో కలిసి పాఠశాలకు చేరుకున్న ఆయన, సదరు విరాళాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులుకి అందజేశారు. ఎమ్మెల్యే సురేంద్ర బాబు విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను చూసి స్ఫూర్తి పొంది, మా ఊరి పాఠశాల అభివృద్ధిలో భాగస్వామినయ్యాను అన్నారు. గ్రామ అభివృద్ధిలో ఎప్పుడూ ముందుండే యల్లప్ప పాఠశాల కోసం ఇంత పెద్ద మొత్తాన్ని అందించడం పట్ల గ్రామస్థులు మరియు పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ఆయనను గ్రామ ప్రజలు, ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించారు.

## నేడు అమరాపురంలో చింత ఫలసాయం వేలం పాట



అమరాపురం మేజర్ న్యూస్ : మండల మండల కేంద్రంలోని అమరాపురం మేజర్ గ్రామపంచాయతీ పరిధి నందు గల ఉన్న చింతపల సాయం బహిరంగ వేలం పాట డివిజనల్ పంచాయతీ అధికారి పెనుగొండ వారు వేలం పాట వేసుకునుటకు తగిన ఉత్తర్వులు ఇచ్చినందున గ్రామపంచాయతీ ఏరియాలోని చింతపల సాయమును వేలం పాట ద్వారా నేడు 7వ తేదీన శనివారం ఉదయం 10:30 నుండి వేలంపాట నిర్వహిస్తామని ఈ ఓ ఆర్ డి ప్రసాద్ మరియు పంచాయతీ కార్యదర్శి యోగానంద్ ప్రకటించారు. అలానే వేలంపాటలో పాల్గొనే వారు రూపాయలు 10,000/- డిపాజిట్ చెల్లించి తగిన నిబంధనలో షరతుల కొరకు పంచాయతీ కార్యాలయం నందు సంప్రదించాలని ఆయన కోరారు.

## మహిళా అభివృద్ధి, సంక్షేమానికి కేంద్ర బడ్జెట్లో పెద్దపీట

**- మహిళా మోర్చా అవగాహన సదస్సులో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కేంద్ర బడ్జెట్లో మహిళా అభివృద్ధికి, సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కొనియాడారు. 2026--27 కేంద్ర బడ్జెట్‌పై రాయలసీమ జోనల్ స్థాయి అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సులో పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, మహిళా మోర్చా సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ హాజరై మాట్లాడుతూ ప్రధాని మోడీ నేతృతంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. మహిళల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన .. మహిళల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో మహిళలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోనల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు, ప్రతి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం

**- కృతజ్ఞతలు తెలిపిన బీసీ కాలనీవాసులు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామంలో బీసీ కాలనీవాసులు.. తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులను.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే స్పందించిన ఆమె... మండల అధికారులతో మాట్లాడి... శుక్రవారం ఎంపీడీవో లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో గ్రామంలో బోరు వేయించారు. సమస్యను తెలిపిన వెంటనే గ్రామంలో బోరు తవ్వించగా.. నీరు పుష్కలంగా పడడంతో... తాగునీటి సమస్య పరిష్కారమైందని... టిడిపి మండల కన్వీనర్ బోయ గంత శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ గంతి లింగన్న, నాయకులు జటంగి ముత్యాలన్న ,పాపం పల్లి శ్రీనివాస్ రెడ్డి, బెస్త జయప్ప, భాష్యం వెంకటేశులు, వెంకట్రామిరెడ్డి, గంటి నరసింహులు, గంటి రవీంద్ర యాదవ్, డీలర్ జేజేవ్ ఎర్రి స్వామి, బాక రమేషు, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు, బిసి కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.

## శింగనమల ఎమ్మెల్యే ఇంటి వద్ద

# క్షుద్ర పూజలు?

**షిఫ్ట్ కారులో వచ్చి నిమ్మకాయలు-తెల్ల ఆవాలు విసిరి పరార్!**

**రెండవ పట్టణ సిఐ శ్రీకాంత్ పూర్తిస్థాయిలో విచారణ!!**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో కలకలం రేపిన ఘటన వెలుగులోకి వచ్చింది. అరవింద నగర్‌లోని సింగనమల ఎమ్మెల్యే నివాసం వద్ద గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు క్షుద్ర పూజలకు పాల్పడ్డ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నిన్న ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో షిఫ్ట్ కారులో వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఒక్కసారిగా ఎమ్మెల్యే ఇంటి వద్దకు చేరుకుని, నిమ్మకాయలు, తెల్ల ఆవాలు మంత్రించి కిటికీ వద్దకు విసిరి వేగంగా పరారీ అయినట్లు సమాచారం. ఈ ఘటనను గమనించిన అక్కడ విధులు నిర్వహిస్తున్న గన్‌మెన్లు, అనుచరులు వారిని పట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే వారు కారులో వేగంగా తప్పించుకున్నారు. ఈ ఘటనపై సింగనమల ఎమ్మెల్యే గన్‌మెన్‌తో పాటు ముగ్గురు అనుచరులు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీకాంత్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన రెండవ పట్టణ సీఐ శ్రీకాంత్ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. సీసీ పుటేజీల ఆధారంగా షిఫ్ట్ కారులో వచ్చి వెళ్లిన వ్యక్తుల కదలికలను పోలీసులు పరిశీలిస్తున్నారు. అయితే, ఘటనకు పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులు ఎమ్మెల్యేకు సమీప బంధువులే అయ్యే అవకాశం ఉందని గన్‌మెన్, అనుచరులు పోలీసులకు తెలియజేసినట్లు సమాచారం. అమరోవైపు, ఆ ఘటనలో ఉపయోగించిన షిఫ్ట్ కారు విషయమై కీలక అంశాలు బయటకు వచ్చాయి. ఆ కారు ప్రస్తుతం వాడుతున్న వ్యక్తి పేరు మీద కాకుండా, గతంలో షోరూంలో అమ్మిన పాత ఓనర్ పేరు మీదనే రిజిస్ట్రేషన్ ఉండటంతో, ఆ కారును ఎక్కడి నుంచి, ఎవరి ద్వారా తెచ్చుకున్నారు అనే అంశంపై లోతైన విచారణ అవసరమని సీఐ శ్రీకాంత్ వెల్లడించారు. ఘటనాస్థలంలో లభించిన తెల్ల ఆవాలు, నిమ్మకాయలు,అ కారు ఫోటోలు, సీసీ ఫుటేజీలు, అనుమానితుల వివరాలను గన్‌మెన్, అనుచరులు పోలీసులకు అందజేసినట్లు సమాచారం. ఈ ఘటన వెనుక భయభ్రాంతులు సృష్టించాలన్న ఉద్దేశమా? రాజకీయ కోణమా? వ్యక్తిగత విభేదాలా? అన్న అంశాలపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. అనంతపురం నగరంలో ప్రజాప్రతినిధి నివాసం వద్ద చోటు చేసుకున్న ఈ ఘటన భద్రతా పరంగా కూడా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

## 22న జరిగే బీసీ సింహ గర్జన జయప్రదం చేయాలి..

**బీసీవై పార్టీ విద్యార్థి రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ పిలుపు**

**శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ దగ్గర పోస్టర్ ఆవిష్కరణ**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22న విజయవాడలోనే జరిగే బీసీ సింహ గర్జన భారీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ బీసీ సురేష్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎస్కేయూ ముఖద్వారం వద్ద ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలి రాజధాని ప్రాంతంలో బీసీలకు 1000 ఎకరాలు భూమిని కేటాయించాలి. బీసీ కులాలకు కార్పొరేషన్ నిధులు సమగ్ర కులగనన విద్యా ఉద్యోగాలలో స్థానిక సంస్థల్లో చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలో ఖాళీగా ఉన్నటువంటి ప్రొఫెసర్ పోస్టులు నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి సంక్షేమ హాస్టల్లో



విద్యార్థులకు సరైన భోజనం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మంజునాథ్ రాము నాయక్ యశ్వంత్ వినోద్ బాబు మరియు బీసీవై పార్టీ నాయకులు లింగారెడ్డి ప్రభాకర్ నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హైందవ ద్రోహి వైకాపా...



**తిరుమల లడ్డూ అపవిత్రం చేసిన వైసీపీని ప్రజలు క్షమించరు..**

**సనాతన ధర్మ పరిరక్షకుడు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తే మూల్యం తప్పదు...**

**జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు అల్టిమేటం..**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు మాట్లాడుతూ.. తిరుమల లడ్డూ ప్రసాదంపై వైసీపీ ప్రభుత్వం చేసిన మహా పాపాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించరని తీవ్రంగా వ్యాఖ్యానించారు. హిందూ ధర్మంపై గౌరవం లేని మాజీ ముఖ్యమంత్రి జగన్, కనీసం డిక్లరేషన్‌పై సంతకం కూడా చేయకుండా శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేశారని ఆరోపించారు. భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతినడంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 2024 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారని గుర్తు చేశారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తుంటే, ఆ ప్రయత్నాలను ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో సుమారు 20 కోట్ల శ్రీవారి లడ్డూలు తయారు చేసి భక్తులకు ఘోర అపచారం చేశారని తెలిపారు. ఈ వ్యవహారంలో భారీగా అవినీతి జరిగిందని, ఏజెంట్ ద్వారా రూ.12 కోట్ల 55 లక్షలు వైసీపీ పెద్దల జేబుల్లోకి వెళ్లాయని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ పై అవాకులు చవాకులు పేలిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని బాబురావు హెచ్చరించారు. అనంతరం నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, సదానందం లు మాట్లాడుతూ.. పాలు, పెరుగు, వెన్న లేకుండానే 60 లక్షల కిలోల కృత్రిమ నెయ్యి సరఫరా చేశారని తెలిపారు. ఇందులో మోనో గ్లిజరైట్స్, లాక్టిక్ యాసిడ్, బీటా కెరోటిన్, ఎసిటిక్ యాసిడ్ వంటి ప్రమాదకర రసాయనాలు వాడినట్టు చెప్పారు. మోనో గ్లిజరైట్స్ తయారీకి జంతు కొవ్వును 200 నుండి 250 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద వేడి చేస్తారని కెమికల్ అనలిస్టులు నిర్ధారించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, చోటు, దరాజ్ భాష, నగర కార్యదర్శులు కుమ్మర మురళి, వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల అశోక్, ఎం. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.